

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ : fb.com/vaartha Digital

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-11-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 279 పేజీలు: 8+16 వెల: 8.00

భూకవచానికి భారీ సౌర తుపానుతో బీటలు! 5

ఇ20ని 420గా మార్చేశారు: రాహుల్

దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు
-డా॥ గిరీష్ కుమార్ సంఘీ,
'వార్త' సిఎండి & మేనేజింగ్ డైరెక్టర్



సెలవు
పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 10వ తేదీ మంగళవారం


వాకీంపేటలో శనివారం జరిగిన సభలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

అసెంబ్లీలో అన్నీ బయటపెడ్తా

స్పీకర్ డిసెంబరులో రెండు రోజులు సభ జరిపితే చాలు..

పదేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ పాలమూరులో ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు

కొడంగల్‌ను దేశానికి రోల్‌మోడల్ చేస్తా

గడ్డం పెంచుకొంటే కెటిఆర్ రేవంత్ కాగలరా?

సంక్రాంతి తర్వాత ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలను కలుస్తా

వాకీంపేట మెగా రైతు మేళా సభలో సిఎం రేవంత్


శనివారం వాకీంపేట మెగా రైతుమేళా సభకు హాజరైన రైతులు, ప్రజలు

కొడంగల్,నవంబరు 7ప్రభాతవార్త: శాసన సభాపతి డిసెంబర్‌లో అసెంబ్లీకి రెండు రోజులు పాటు అనుమతిస్తే కేసీఆర్ అవినీతి అక్రమాలపై నిజాలు బయటపెట్టి తాటతీస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.శనివారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం వాకీంపేటలో నిర్వహించిన మెగా రైతు మేళా,పారిశ్రామిక ప్రదర్శన సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పదేళ్ళ బీఆర్ఎస్ పాలనపై పంచ్ డైలాగ్‌లతో విరుచుకుపడ్డారు.గతంలో బూర్గుల రామకృష్ణఆణరావు హైద్రాబాద్ రాస్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారు. తదనంతరం పాలమూరుకు వివిధ అవకాశాలు దక్కినా జిల్లా >>2

పారిశ్రామిక మ్యాప్‌గా కొడంగల్ 7

రేరా ఇండస్ట్రియల్ మ్యాప్‌లో పారిశ్రామిక వేత్తలతో సిఎం రేవంత్

కొడంగల్ ఎత్తిపోతలులో

పొంగులేటి కంపెనీ!

రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం

చుక్క నీరు అందకముందే ఐదు రెట్లు వ్యయం పెంపు: కెటిఆర్



హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: కోడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యవహారంపై శనివారం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తలకిందులుగా పడినా గెలుపు తమదే అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కోడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్ ప్రభుత్వం టెండర్లు పిలిస్తే, మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా టెండర్లలో పాల్గొన్నదని ఆరోపించారు. మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలని, చివరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం సాధించేలా వ్యవహారం నడిచిందని విమర్శించారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరిగిపోవడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014లో సుమారు >>2

రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు బీమా

కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల పరిహారం

ఇన్సూరెన్స్ కంపెనీలతో కుదిరిన ఒప్పందం

కుటుంబ బీమా అమలుకు మార్గదర్శకాలు ఖరారు

2



'ఎమర్జెన్సీ' పోరపాటే

సంజయ్ గాంధీని అదుపులో ఉంచి ఉంటే నష్టం తగ్గేది

'గార్డియన్' ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోనియా గాంధీ

న్యూఢిల్లీ, నవంబరు 7: మాజీప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అత్యంత వివాదాస్పద అధ్యాయాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ నిర్ణయాన్ని ఒక పొరపాటు నిర్ణయంగా అభివర్ణించిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు >>2


శనివారం అయోధ్యలో 30 లక్షలకు పైగా మట్టి దీపాలను వెలిగించిన దృశ్యం

2

అయోధ్యలో దీపవైభవం

30 లక్షలకు పైగా మట్టి దీపాలతో వెలిగిన 56 ఘాట్లు







శనివారం బాగ్‌డోగ్రాలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో వాయుసేన సిబ్బందికి మిఠాయి తినిపిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

సిఎం దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రజల జీవితాల్లోని చీకట్లను తొలగించి, వారి బతుకుల్లో కొత్త వెలుగులు నింపే లక్ష్యంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. దీపాల వెలుగులతో ఇళ్లను, పరిసరాలను అలంకరించుకుని రాష్ట్ర ప్రజలంతా ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.దీపావళి కాంతులు ప్రతి ఇంటా సుఖసంతోషాలను నింపాలని, ప్రజల జీవితాలు ఆయురారోగ్యాలు, సిరిసంపదలు,శాంతిసౌభాగ్యాలతో వెల్లివిరియాలని సిఎం ఆకాంక్షించారు.

కెసిఆర్ దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞానకాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని దీపావళి పండుగ మనకు అందిస్తున్నదని కేసీఆర్ తెలిపారు. దీపావళి ప్రత్యేక సాంప్రదాయం, బాణాసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులందరూ పండుగ సంబురాలు నిర్వహించుకోవాలని కేసీఆర్ కోరారు.రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరేలా, రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించేలా.. లక్ష్మీదేవి అమ్మవారు కరుణాకటాక్షాలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.

అయోధ్యలో దీపవైభవం

30 లక్షలకు పైగా మట్టి దీపాలతో వెలిగిన 56 ఘాట్లు

అయోధ్య, నవంబరు 7: దీపావళి పర్వదినానికి ముందు రోజు శనివారం అయోధ్య నగరం భక్తి పారవశ్యంతో వెలిగిపోయింది. పదోసారి నిర్వహించిన దీపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సరయూ నది తీరంలోని 56 ఘాట్లలో 30 లక్షలకు పైగా మట్టి దీపాలను వెలిగించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. నగరం యొక్క గొప్ప ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అద్భుతమైన లైట్ అండ్ సౌండ్ షో ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వేలాది మంది భక్తులు, ప్రజలు ఘాట్ల వద్దకు చేరుకుని దీపోత్సవాన్ని తిలకించారు. రామాయణంలోని ముఖ్యమైన ఘట్టాలను ప్రతిబింబించేలా కళాకారులు ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు. విస్తృతమైన వేదికలపై నాటకీయ ప్రదర్శనల ద్వారా రామాయణంలోని కీలక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించారు. పదో దీపోత్సవ వేడుకల కోసం గత కొన్ని రోజులుగా భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పాటు పలువురు సాధువులు, ప్రముఖులు వేడుకల్లో పాల్గొన్నారు.

ఎత్తిపోతలులో పొంగులేటి కంపెనీ!

>> రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. అంటే దాదాపు ఐదు రెట్లు వ్యయం పెరిగిందని, ప్రజాధనాన్ని ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అందలేదని విమర్శించారు.ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. టెండర్లలో పారదర్శకతకు తావులేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు.ఒకవైపు తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

11 నుంచి ఆక్వాన్ తుఫాను

మూడు రోజుల పాటు అక్కడక్కడ వర్షాలు

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: ఖరీఫ్ పంట చేతికి అందివస్తున్న తరుణంలో ఇప్పటికే వరుస తుఫాన్లతో ఆందోళన చెందుతున్న రైతాంగానికి మరొకటి ముంచుకొస్తోంది. ఈ నెల 11 నుండి 16 తేదీల మధ్య కాలంలో బంగాళాఖాతంలో ఆక్వాన్ తుఫాను ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడి, అది క్రమక్రమంగా బలపడి అల్పపీడనంగా మారుతుందని వెల్లడించింది. ఈ తుఫానుకు ఇరాన్ దేశం ఆక్వాన్ అనే పేరును కేటాయించింది. కాగా తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ వాతావరణ శాఖ తెలిపింది. లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. దిగువ ట్రోపో ఆవరణంలో యానాం పరిసర ప్రాంతాల్లో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని ముఖ్యంగా కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, భువనగిరి జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అలాగే ఈ జిల్లాల్లో వర్షాల సమయంలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పాటు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనించాలని సూచించింది.

వారం - వర్జ్యం

08-11-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆశ్వీయుయ మాసం, దక్షిణాయణం,
శరదృతువు, కృష్ణపక్షం, విశాఖ కార్తె,
తి. చతుర్దశి ఉ.11.30. న. స్వాతి పూర్తి
వ. ఉ.11.49 - మ.1.31
దు.మ.3.59 - సా.4.45
రాహు.సా.4.30-సా.6.00,
శుభ స. లేదు.

వారాఫలం

మేషం : ఆత్మీయవర్గం అన్ని విధాలా సహకరిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి.

వృషభం : ఋణాలు చేయనంతవరకు ఆర్థికంగా ఇబ్బందలేవీ ఏర్పడవు. రహస్య ప్రయాణాలు తప్పవు.

మిథునం : పరిస్థితుల ప్రభావం వలన ఒకరికిచ్చిన మాటను నిలుపుకోలేకపోతారు. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

కర్కాటకం : దైవానుగ్రహం రక్షిస్తున్నట్లుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. సహనాన్ని, ఓర్పును కనబరుస్తారు.

సింహం : అనవసరమైన వివాదాలు చోటు చేసుకుంటాయి. మీ నిజాయితీని ఋజువు చేసుకుంటారు.

కన్య : ఈ రోజు శుభ సమాచారాన్ని అందుకుంటారు. బ్యాంక్ లోన్లు మంజూరు అవుతాయి. మీ ఆలోచనలకు కార్యరూపం ఇస్తారు.

తుల : జీవిత భాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. జాగ్రత్తలు పాటించండి.

వృశ్చికం : ప్రతి విషయాన్ని కీడెంచి, మేలెంచమన్న విధంగా చూస్తారు. మీ ప్రయోజనాలు పదిలంగా ఉంటాయి.

ధనుస్సు : గోప్యంగా కొన్ని పనులు చేపట్టి వాటిని అభివృద్ధి పథంలో నడిపించడానికి సమాయత్తమవుతారు.

మకరం : మధ్యవర్తి ద్వారా శుభకార్య ప్రయత్నాలలో ముందడుగు వేయగలుగుతారు. కొన్ని విషయాలలో నిక్కచ్చిగా వ్యవహరిస్తారు.

కుంభం : రాజకీయపరంగా తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. లౌక్యంగా వ్యవహరిస్తారు. అమ్మకాలు లాభిస్తాయి.

మీనం : సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేయటానికి ఇది అనుకూలమైన సమయం కాదు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

వారం - వర్జ్యం

09-11-2026, సోమవారం,
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆశ్వీయుయ మాసం, దక్షిణాయణం,
శరదృతువు, కృష్ణపక్షం, విశాఖ కార్తె,
తి. అమావాస్య మ.12.34. న. స్వాతి ఉ.7.24
వ. మ.1.27 - మ.3.11
దు1. మ.12.13 - మ.12.59
దు2. మ.2.30 - మ.3.16
రాహు. ఉ.7.30 - ఉ.9.00
శుభ స. లేదు

వారాఫలం

మేషం : వ్యాపారాలపరంగా సాధారణ ఫలితాలు పొందుతారు. వ్యక్తిగత హోదా పొందుతారు.

వృషభం : క్రమబద్ధమైనటువంటి ప్రణాళికలను ఏర్పరుచుకొని ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తారు. వాహనసౌఖ్యం.

మిథునం : ముఖ్యమైన పత్రాలు భద్రతపట్ల జాగ్రత్తగా ఉండండి. చిన్న చిన్న విషయాలకు కూడా భావోద్వేగాన్ని పొందుతారు.

కర్కాటకం : చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఓ కొలిక్కి వస్తాయి. శుభవార్తలు వింటారు.

సింహం : స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూలపడుతుంది. పరపతిని పెంపొందించుకోవడానికి చేసే యత్నాలు అనుకూలిస్తాయి.

కన్య : ఊహించని అవకాశాలు కలిసివస్తాయి. శుభకార్య ప్రసంగాలు సాగిస్తారు. కొనుగోలు, అమ్మకాలు సాగిస్తారు.

తుల : ప్రమోషన్ విషయంలో సాంకేతికపరమైన లోపాలు చోటుచేసుకుంటాయి. వివాదాస్పద అంశాలు పరిష్కరించుకుంటారు.

వృశ్చికం : మిశ్రమ ఫలితాలు ఉంటాయి. ముఖ్యమైన కార్యక్రమాలను ప్రయాస మీద పూర్తి చేసుకుంటారు.

ధనుస్సు : శుభకార్యాలలో నూతన పరిచయాలు కొత్త మిత్రత్వానికి దారి తీస్తాయి. అవి మనకి ఉపకరిస్తాయి.

మకరం : కుటుంబంలో భేదాభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. జాగ్రత్త వహించండి.

కుంభం : ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

మీనం : కీలక నిర్ణయాలు నిధానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

అసెంబ్లీలో అన్నీ బయటపెడ్తా

>> అభివృద్ధిలో ముందుకు వెళ్ళలేదన్నారు. తెలంగాణా వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని అనాడు వినర్‌రావును కాదని 2009లో ప్రజలు కేసీఆర్‌ని పార్లమెంట్‌కు పంపారని, దీంతో కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్ కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల ప్రాజెక్టుఉ పూర్తవుతాయని అంతా అనుకున్నారని, 2014లో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పాటై ఉంటే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేవని, ఈ ప్రాంత ప్రజల కల నెరవేరేదన్నారు. పదేళ్ళు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగినా పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శించారు. కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలన్న ఆలోచన చేయలేదని, కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టు ఇస్తామన్నా లెక్క చేయక ప్రాణహిత ప్రాజెక్టును పక్కనబెట్టి కాళేశ్వరం కట్టించారని పేర్కొన్నారు. పేరు మార్చి ఊరు మార్చి అంచాలను మార్చారని విమర్శించారు. కాళేశ్వరం కట్టింది వాళ్ళ హయంలోనే కాళేశ్వరం అవకతవకలపై మే సిబిఐ విచారణకు ఆదేశిస్తే ఢిల్లీకి వెళ్ళి మోదీ ముందు మోకరిల్లి సీబీఐ విచారణ జాప్యం చేయాలని కోరింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఆనాడు హరీష్‌రావు తనను కాళేశ్వర రావు అని పొగిడించుకున్నారని, ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌజ్‌ల నుంచి నీళ్ల వదలాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని, కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేవాదుల నుంచి నీళ్ళు సీతారామ ద్వారా ఖమ్మం రైతులకు అందించామని చెప్పారు. సమ్మక్క సారలమ్మ నుంచి దేవాదుల ద్వారా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా రైతాంగానికి అందిస్తున్నట్లు తెలిపారు. కన్నెపల్లి పంపులను అన్ చేసి నీళ్ళు ఎత్తితే మరి మేడిగడ్డ ఎందుకు కట్టారని ప్రశ్నించారు. మూడు పంపులు ఏకకాలంలో పనిచేసినప్పుడే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుతదని, కానీ మీ కాసుల కక్కుర్తి వల్లే మేడిగడ్డ కూలిందని, ఈ కరువు కాలంలో కాళేశ్వరం నుంచి చుక్క నీరు కూడా ఇవ్వలేని పరిస్థితుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టుతో ఇవాళ లక్షలాది ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. వాస్తవాలను వక్రీకరించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఈ వేదికగా స్పీకర్ గారిని ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా, డిసెంబర్‌లో ఎల్‌నీఒ, కాళేశ్వరం, గోదావరి జలాలపై రెండు రోజుల చర్చకు అనుమతివ్వాలన్నారు. కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు మొత్తం తెచ్చుకోని నిజాలు బయట పెట్టి తాట తీస్తానని ఘాటుగా హెచ్చరించారు. పదేళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కొడంగల్‌కు ఏం చెశారని ప్రశ్నించారు. కృష్ణ, వికారాబాద్ రైల్వేలైన్‌ను అడ్డుకున్నది మీరు కాదా. . ? సిమెంట్ ఫ్యాక్టరీలను అడ్డుకున్నారని ఆరోపించారు. సాగునీరు ఇవ్వలేదు, తాగునీరు ఇవ్వలేదు, చదువుకునే అవకాశాలు ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డాకా మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వేగంగా జరుగుతున్నాయని గుర్తు చేశారు. అనాడు ఎకరానికి పరిహారం రూ. 2లక్షలు కూడా ఇవ్వలేదని, కానీ మా మంత్రి శ్రీహరి రైతులకు ఎకరాకు రూ. 20లక్షలు ఇచ్చారని తెలిపారు. కొడంగల్ బాగుపడుతుందని కడుపునిండా విషం పెట్టుకొని అవినీతి జరిగిందని విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. మీరు ఇచ్చిన ఈ అవకాశంతో మూడేళ్ళలో ఇక్కడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ఢిల్లీ నుంచి నోయిడా ముంబై నుంచి పూణే వరకు ఎలాంటి అభివృద్ధి జరిగిందో. . హైద్రాబాద్ ఎయిర్ పోర్టు నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి చేసి దేశానికి మోడల్‌గా కొడంగల్‌ను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కొడంగల్‌ను ఎడ్యూకేషన్ హబ్‌గా తీర్చి దిద్దబోతున్నట్లు చెప్పారు. తాండూర్ కంది పప్పును వివిధ దేశాలకు ఎగుమతి చేసేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటామని, కొడంగల్ దేశానికి ఒక అభివృద్ధి చెందిన మోడల్‌గా తీర్చి దిద్దుతామన్నారు. రేరా ఎడ్యూకేషన్ హబ్, రేరా ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేసుకుందామని, రూ. 10వేల కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంబించబోతున్నట్లు తెలిపారు. పదేళ్ళు రాజకీయాలకు అతీతంగా కొడంగల్‌ను అభివృద్ధి చేసుకుందామని, మీకంటే నాకు ఆత్మ బంధువులు ఎవరూ లేదని అన్నారు. అందరికి రేపు దీపావళి, కొడంగల్ ప్రజలకు ఇవాళ దీపావళి వచ్చిందని చమత్కరించారు. నాయకు ప్రజల అభిమానం ఉందని, నన్ను చూసి ఒకాయన గడ్డం పెంచుకున్నాడట, పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే నక్క పులి కాదని, గడ్డ పెంచుకున్నంత మాత్రాన నువ్వు రేవంత్‌రెడ్డివి కాలేవని కేటీఆర్‌పై పరోక్షంగా పంచ్ డైలాగులతో విచురుకుపడ్డారు. పది జన్మలు ఎత్తినా నువ్వు కేటీఆర్‌వు అవుతావు తప్ప రేవంత్‌రెడ్డివి కాలేవన్నారు. రేవంత్‌రెడ్డి కావాలంటే కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకునే ధైర్యం ఉండాలన్నారు. పిడుగులు మీదపడ్డా నమ్మినవాడి కోసం నిలబడే తెగువ ఉండాలన్నారు. వేసాలు మార్చి, , బాసా మార్చినా బుద్ది రానంత వరకు తెలంగాణా ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎలీనీఒ కరువు వస్తుంది, , ఆరుతడి పంటలు వేయాలని, ప్రభుత్వం మేలు కోరుతుంది. . మీకు అండగా నిలవాలనుకుంటోందని సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు వేదికగా పిలుపునిచ్చారు. మీ మేలు కోరే సోదరుడిగా చెబుతున్నా జాగ్రత్తగా ఆలోచించి పంటలు వేయాలని, సంక్రాంతి తరువాత ప్రజా బలం కార్యక్రమంతో ప్రతి గ్రామానికి వచ్చి అందరినీ కలుస్తానని, ఎల్‌నినో కరువును మనమందరం కలిసికట్టుగా ఎదుర్కొవాలని సీఎం రేంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్, మహబుబ్‌నగర్ జిల్లాల ఇంచార్జ్ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహా, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు మల్లు రవి, వేంనరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నేం శ్రీనివాస్‌రెడ్డి, రాంమ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, రైతు కమీషన్ చైర్మేన్ కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు బీమా

కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల పరిహారం

ఇన్సూరెన్స్ కంపెనీలతో కుదిరిన ఒప్పందం

కుటుంబ బీమా అమలుకు మార్గదర్శకాలు ఖరారు

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం మరో పథకం అమలుకు సిద్ధమైంది. ప్రతీ కుటుంబానికి రూ 5లక్షల మేర జీవిత బీమా కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు పథకం అమలులో భాగంగా దీనికి సంబంధించి మార్గదర్శకాలు సిద్ధం అయ్యాయి. వార్షిక బడ్జెట్ లో ప్రకటించిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు చేయనుంది. ప్రతీ కుటుంబానికి ప్రయోజనం కలిగేలా ఈ పథకం పూర్తిగా ఉచితంగా ప్రభుత్వం అందించనుంది. అధికారవర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ పథకం అమలు కోసం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికి వెళ్లి దరఖాస్తులను సేకరించాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.15 కోట్ల కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ బీమా సదుపాయానికి అర్హులుగా తేల్చారు. ఇందిరమ్మ కమిటీలు సేకరించిన దరఖాస్తులను ఆయా మండల తహశీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వీకరించి పరిశీలించి ఫైనల్ చేయనున్నారు. ఈ నెల 19వ తేదీన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ బీమా పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించనుంది. ఈ మేరకు ముహూర్తం ఖారారు చేసింది. సిద్దిపేటలో జరగనున్న బహిరంగ సభలో ఈ కొత్త పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబసభ్యులకు రూ.5 లక్షల బీమా సొమ్ము అందుతాయి. ఏ కారణంతో మరణించినా ఈ బీమా సొమ్ము అందుతుంది. ఇందుకోసం ఇన్యూరెన్స్ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రేషన్ కార్డు ఉన్నవారు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించే అవసరం ఉండదు. ప్రభుత్వమే ఇన్సూ రెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. అదే విధంగా ఈ నెల 19వ తేదీ నుండి రాష్ట్రంలోని అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆ రోజు నుంచి ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని జిల్లాలకు ఇందిరమ్మ చీరలు పంపించారు. పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి పంపిణీ చేపట్టేందుకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ నివాసంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

సైనికులతో దీపావళి జరుపుకొంటా..

దీపాల పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, నవంబరు 7: దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపాల పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా సైనికులతో కలిసి దీపావళి పండుగను జరుపుకోనున్నట్లు వెల్లడించారు. వీడియో సందేశం ద్వారా ప్రధాని మోడీ మాట్లాడుతూ మీ అందరిలాగే నేను కూడా దీపావళి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటాను. ఈ సందర్భంగా మన సైనికుల మధ్య గడపడం నాకు ఒక సంప్రదాయంగా మారింది. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని తెలిపారు. అంతకుముందు కూడా దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని చీకటిపై వెలుగు, చెడుపై మంచి, నిరాశపై ఆశ సాధించే శాశ్వత విజయానికి ఈ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరిలో దయాగుణాన్ని పెంపొందించి, సానుకూల దృక్పథాన్ని అలవరచుకుని, ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేసే స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. భారత ప్రభుత్వానికి చెందిన జన్ సంపర్క్ పోర్టల్‌లో పోస్టు చేసిన సందేశంలో ప్రియమైన దేశ ప్రజలారా పవిత్రమైన దీపావళి పర్వదినం సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, నిరాశపై ఆశ సాధించే శాశ్వత విజయాన్ని ఈ పండుగ చాటిచెబుతుందని మోడీ పేర్కొన్నారు. భారతదేశ గొప్ప సంప్రదాయాలను గుర్తుచేసుకోవడంతో పాటు, పరస్పర ఐక్యత, అనుబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు దీపావళి ఒక మంచి సందర్భమని ప్రధాని అన్నారు. దీపావళి ప్రతి ఇంట్లో ఆనందం, సామరస్యం, సౌభాగ్యాన్ని వెలిగించాలి. ఈ పండుగ మనలో దయాగుణాన్ని పెంపొందించి, సానుకూల ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు కోసం పనిచేసే స్ఫూర్తిని నింపాల్ఠి అని ఆకాంక్షించారు. సంపన్నమైన, అభివృద్ధి చెందిన వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నూతన ఉత్సాహం, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. మరోసారి దేశ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలుసుకుని దీపావళి శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు. ఉపరాష్ట్రపతి సిరాధాకృష్ణన్ నివాసానికి వెళ్లిన ప్రధాని అక్కడ స్వయంగా దీపావళి పూజలో పాల్గొని లక్ష్మీ దేవికి హారతులిచ్చారు. అనంతరం ఉపరాష్ట్రపతి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

'ఎమర్జెన్సీ' పోరపాటే

>> సోనియా గాంధీ సంజయ్ గాంధీని అదుపులో ఉంచి ఉంటే, ఎమర్జెన్సీ విధింపు తర్వాత జరిగిన నష్టంలో చాలా వరకు నివారించగలిగేవారమని పేర్కొన్నారు. తన కొత్త జ్ఞాపకాల పుస్తకంబిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్ విడుదలకు ముందు అంతర్జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోనియా ఈ విషయాలను వెల్లడించారు. తన అత్త ఇందిరా గాంధీ కూడా ఎమర్జెన్సీ విధించేందుకు అంతగా ఇష్టపడలేదని ఆమె చెప్పారు. ఎమర్జెన్సీ కాలంలో పౌర హక్కులు నిలిపివేయడంతో పాటు ప్రతిపక్ష నాయకులపై తీవ్ర అణచివేత, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై సోనియా గతంలోనూ మాట్లాడారు. 2016లో రాజ్‌దీప్ సర్దేశాయ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధింపు విషయంలో అసౌకర్యంగా భావించారని, లేకపోతే 1977లో ఎన్నికలు నిర్వహించేవారు కాదని ఆమె పేర్కొన్నారు. అయితే తాజా వ్యాఖ్యల్లో ఎమర్జెన్సీ నిర్ణయం విషయంలో గాంధీ కుటుంబంలో నెలకొన్న విభేదాల గురించి మరింత వివరంగా వెల్లడించారు.

ఎమర్జెన్సీ విషయంలో రాజీవ్, సంజయ్ మధ్య విభేదాలు

తన కొత్త పుస్తకంలోని కొన్ని అంశాలను పంచుకున్న సోనియా గాంధీ ఇందిరా గాంధీ మనసులో ప్రజాస్వామ్య భావాలు బలంగా ఉండేవని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. చాలామంది ఈ మాట విని నవ్వవచ్చు. కానీ ఎమర్జెన్సీ విధించిన విషయంలో ఆమె ఎప్పుడూ సౌకర్యంగా లేరని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. ఆ నిర్ణయం ఆమె మనసును ఎంతగానో కలచివేసి ఉంటుందని భావిస్తున్నానని సోనియా పేర్కొన్నారు.1975 నుంచ



ఈగల్ పోలీసులకు పట్టుబడ్డ గంజాయి డాన్ నీతూబాయి

గంజాయి లేడీ డాన్ నీతూబాయి అరెస్ట్

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: గంజాయి లేడీ డాన్ కలపాటి నీతూ భాయిని ఈగల్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని అనేక చోట్ల ఆమెపై 30కిపైగా కేసులుండగా తాజాగా కొన్నేళ్లుగా ఆమె తప్పించుకుని తిరుగుతుండగా ఈగల్ పోలీసులు పక్కా సమాచారంతో శనివార ం నాడు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఆమెను ఈగల్ బృందం అరెస్టు చేసింది. పదేళ్లకు పైగా నీతూ భాయి గంజాయి దం దా కొనసాగిస్తుండడం విదితమే. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు టార్గెట్‌గా ఆమె గంజాయి వ్యాపారం చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఆమెపై పలు పోలీ సు స్టేషన్‌లో కేసులు నమోదు కాగా రెండేళ్లుగా పోలీసుల కళ్లు గప్పి తిరుగుతోంది. అయితే నీతా భాయిపై తీవ్రంగా దృష్టి పెట్టిన ఈగల్ బృందం ఆమెను ఎట్టకేలకు అదుపులోకి తీసుకుంది. నీతూ భాయిపై సుమారు 30కి పైగా కేసులు ఉండడం గమనార్హం. కాగా అరెస్టు సమయంలో ఆమె వద్ద ఎలాంటి మత్తు పదార్థాలు లభించనప్పటికీ లక్షరూపాయల వరకు నగదును పోలీసులు స్వా ధీనం చేసుకున్నారు. ఇటీవల నీతూభాయి అక్రమ సంపాదన, మనీ లాండ రింగ్‌పై ఈడీ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు నిర్వహించడం తెలిసిందే.

హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), నవంబరు 7, ప్రభాతవార్త: అమీర్‌పేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అమృత హో టల్ మేనేజ్‌మెంట్ కాలేజీలో చదువుతున్న ఓ విద్యార్థి మృతి చెందడం కల కలం రేపింది. విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. తమతో కలిసి చదువుతున్న విద్యార్థి మృతి చెందడంతో తోటి విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఘటనతో కాలేజీ పరిసరాల్లో విషాద వాతావరణం నెలకొంది. విష యం తెలుసుకున్న పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి ఆత్మహ త్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఫిల్మ్‌నగర్‌లో పోలీసుల దారి దోపిడి

పరారీలో కానిస్టేబుల్, పోలీసుల అదుపులో హోంగార్డు

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), నవంబరు 7, ప్రభాతవార్త: రక్షణ కల్పించాల్సిన రక్షకభటులే భక్షకులుగా మారారు. బెదిరించి, దౌర్జన్యం చేసి ఓ వ్యక్తి నుంచి ఏకంగా రూ.50 వేలు దోచుకున్న ఘటన ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా షిరిడి గ్రామానికి చెందిన గుంటటి సత్యనారాయణ(33) ప్రస్తుతం నార్సింగి బైరాగిగూడలోని శివసాయి నగర్‌లో నివాసముంటున్నారు. తన కున్న గోల్డ్ లోన్ చెల్లించేందుకు గాను గోపన్నపల్లికి చెందిన మిత్రుడు సాగర్ వద్ద వడ్డీకి నగదు సర్దుబాటు చేసుకున్నారు. ఈ నెల 4న సాయంత్రం 6:45 గంటల ప్రాంతంలో షేక్‌పేట్ నాలా జంక్షన్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద సాగర్ బాధితుడికి రూ.3 లక్షల నగదును అందజేశారు. సత్యనారాయణ ఆ నగదును బ్యాగ్‌లో పెట్టుకుని జీప్ వేస్తుండగా, ఇద్దరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. బ్యాగ్‌లో ఏముందని ప్రశ్నించగా, భయపడిన బాధితుడు అందులో స్వీట్ బాక్స్ ఉందని చెప్పాడు. పోలీసులు బెదిరింపులకు దిగి, బ్యాగ్‌ను బలవంతంగా తెరిపించారు. బ్యాగులో నగదును గమనించి..నువ్వు మా నిఘాలో ఉన్నావు.. నిన్ను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెళ్తాం.. అంటూ బెదిరించారు. బాధితుడు వేడుకోగా, రూ.70 వేలు ఇస్తేనే వదిలేస్తామని డిమాండ్ చేశారు. బాధితుడు ఎంత బతిమాలినా వినకుండా, అతని బ్యాగ్ నుంచి బలవంతంగా రూ.50 వేలు లాక్కున్నారు. మిగిలిన రూ.20 వేల కోసం ఒత్తిడి చేస్తూనే, అతని ఫోన్ నంబర్ తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. భయాందోళనలకు గురైన బాధితుడు తేరుకుని ఆరా తీయగా ఆ ఇద్దరిలో ఒకరు ఫిల్మ్‌నగర్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్ ఎస్.మల్సూర్(పీసీ 9987), హోంగార్డు వి.మోహన్ గౌడ్(హెచ్‌జీ 7342)గా గుర్తించాడు. ఫిల్మ్‌నగర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితులపై బీఎన్ఎస్ సెక్షన్ 309(4), 126(2), 351(2) రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మెదక్ మావేలి ఘన్‌పూర్‌లో ఈగల్ దాడులు

భారీగా కల్తీ కల్లు స్వాధీనం, నలుగురు అరెస్టు

బానిసలైన ఎనిమిది మంది గుర్తింపు, వీరికి బిజడ్ఓ పాజిటివ్ నిర్ధారణ

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్తీ కల్లు తయారీ కేంద్రాలతో పాటు వీటిని విక్రయించే డిపోలపై ఈగల్ దాడులు కొన సాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ సహా పలుచోట్ల ఈగల్ సిబ్బంది దాడిచేసి భారీగా కల్తీ కల్లును ధ్వంసం చేయడంతో పాటు పలువురిని అరెస్టు, వారి అక్రమాస్తులను జప్తు చేయడం తెలిసిందే. తాజాగా శనివారం నాడు మెదక్ జిల్లాలోని హవేలి ఘన్‌పూర్ పరిధి లో పదికి పైగా కల్లు దుకాణాలపై ఈగల్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల సమయంలో ఆయా కల్లు దుకాణాలలో కల్లు తాగుతూ వింతగా ప్రవర్తిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుని పరీక్షలు చేయగా ఇందులో ఎనిమిది మందికి ప్రమాదకర బెంజోడయాజెపం (బిజడ్ఓ) పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. కల్తీ కల్లు తయారీకీ వాడే అల్ప్రాజోలంతో పాటు ఇతర రసాయనాల వల్ల ఈ కల్లును తాగే వారికి ఈ డ్రగ్ పా జిటివ్‌గా వస్తుంది. ఇది మోతాదుకు మించితే కల్తీ కల్లు తాగే వారి నాడి వ్యవస్థ దెబ్బతిని ప్రాణాలకు ముప్పుగా మారుతుందని, కొన్నిసార్లు స దరు వ్యక్తులు మరణిస్తారని అధికారులు చెబుతున్నారు. బిజడ్ఓ పాజిటివ్‌గా వచ్చిన ఎనిమిది మందికి ఈగల్ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి కల్తీ కల్లుకు దూరంగా వుండాలని కుటుంబ సభ్యుల సమక్షంలో హెచ్చరించారు. ఇదే సమయంలో బూరుగుపల్లి, వాడి గ్రామాలలోనూ ఈగల్ దా డులు నిర్వహించింది. ఇక్కడ ఐదు దుకాణాలతో పాటు ఒక కల్లు డిపోపై దాడి చేశారు. ఈ సందర్భంగా 180 బాటిళ్ల కల్తీ కల్లును జప్తు చేశారు . ఈ సందర్భంగా ఐదు కేసులను ఈగల్ పోలీసులు నమోదు చేయగా ఇక్కడ వున్న బూచంపల్లి వీరేశం గౌడ్ (35), కలాలి కిషన్ గౌడ్ (30), కొత్తపల్లి నారా గౌడ్ (27), కొత్తపల్లి లక్ష్మణ్ గౌడ్ (37)లను అరెస్టు చేశారు. ఈ కేసులో పద్మటి శ్రీనివాస్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్‌లు పారి పోగా వారి కోసం గాలిస్తు న్నారు. రాష్ట్రంలో కల్తీ కల్లుపై ఉక్కుపాదం మోపుతామని ఈ విషయంలో ప్రజల సహకారం కావాలని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్యా తెలిపారు. కల్తీ కల్లుకు సంబంధించి ఎలాంటి సమాచారం వున్నా 1908 లేదా 8712671111కు వెంటనే తెలపాలని ఆయన కోరారు.

నైనీ నుంచి బొగ్గు అధికోత్పత్తికి చర్యలు

సింగరేణి సిఎండి డాక్టర్ ప్రకాష్

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: ఒడిశాలోని నైని బ్లాక్ నుండి ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాల మేర బొగ్గు అధికోత్పత్తి సాధించడం కోసం చర్యలు తీసుకోవాలని సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఓవర్ బర్డెన్ తొలగింపును పెంచాలన్నారు. ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం నైనీ నుండి రోజుకు కనీసం 20వేల టన్నులకు పైగా బొగ్గు సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా జరపడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ బర్డెన్ తొలగింపును పెంచడం వల్ల ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉంది కనుక ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బొగ్గు రవాణా సజావుగా సాగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. నైనీ గని జిఎం బైద్య ప్రస్తుతం జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు తదితర అంశాలను వివరించారు.

ఓవర్‌టేక్ యత్నం..ముగ్గురి ప్రాణాలు బలి!

లారీని ఢీకొన్న ద్విచక్రవాహనం

ఇద్దరు అక్కడికక్కడే మృతి

ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే మృత్యుఒడికి చేరిన యువకుడు.. మూడు కుటుంబాల్లో తీరని విషాదం



మంచిర్యాల,నవంబరు 7,ప్రభాతవార్త: మంచిర్యాల జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మూడు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. లారీని అధిగమించే క్రమంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి ఢీకొనడంతో ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు ప్రమాద స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా,తీవ్రంగా గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. శనివారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న లారీని గుడిపేట చేపల మార్కెట్ సమీపంలో ముగ్గురు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం అధిగమించేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో ద్విచక్రవాహనం లారీని ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు అఫ్రోజ్ (24), సోహెల్ (23) అక్కడికక్కడే మృతిచెందారు. వీరిద్దరూ మంచిర్యాల పట్టణానికి చెందినవారిగా గుర్తించారు. నస్పూర్ కృష్ణ కాలనీకి చెందిన సిద్ధు (25) తీవ్రంగా గాయపడటంతో వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన కూడా తుదిశ్వాస విడిచాడు. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది.

ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే అనంతలోకాలకు

ఈ ప్రమాదంలో మృతిచెందిన సిద్ధు కుటుం బంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తల్లి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుం డగా, సిద్ధు తన తాతయ్య వద్ద నస్పూర్ కృష్ణ కాలనీలో ఉంటున్నాడు. ఇటీవలే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్మికుడిగా ఉద్యో గంలో చేరాడు. కొత్త ఉద్యోగంతో కుటుంబానికి అండగా నిలుస్తాడని, జీవితంలో స్థిరపడతాడని ఆశించిన కుటుంబ సభ్యులకు విధి వక్రించింది. ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించడంతో ఆ కుటుం బం కన్నీరుమున్నీరవుతోంది. కుమారుడి మృతితో తల్లి రోదనలు మిన్నంటాయి. ముగ్గురు యు వకులు చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడంతో నస్పూర్, మంచిర్యాల ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

సింగరేణిలో 1,135 మంది క్రమబద్ధీకరణ

జనరల్ అసిస్టెంట్లుగా బదలీ, ట్రైనీ ఉద్యోగులు

ఉత్తర్వులు జారీ చేసిన సంస్థ యాజమాన్యం

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: బొగ్గు గనుల్లో పనిచేస్తున్న 1,135 మంది బదిలీ వర్కర్లు, ట్రైనీలను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరించేందుకు సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది.గత రెండు మూడు సంవత్సరాలుగా లేదా అంతకంటే ఎక్కువ కాలంగా క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న కార్మికులకు ఈ నిర్ణయం వల్ల ప్రయోజనం చేకూరుతుందని చెబుతున్నారు. ఈ క్రమబద్ధీకరణ ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సంస్థలోని పారిశ్రామిక సంబంధాలు, సిబ్బంది నిర్వహణ విభాగం జనరల్ మేనేజర్ ఒక సర్కులర్ జారీ చేసింది. దీని ప్రకారం, డిసెంబర్ 31, 2025న లేదా అంతకు ముందు కంపెనీలో చేరి, బదిలీ వర్కర్లు, జనరల్ అసిస్టెంట్ ట్రైనీలుగా పనిచేస్తున్న కార్మికులు, డిసెంబర్ 31, 2025 వరకు ఏదైనా క్యాలెండర్ సంవత్సరంలో అండర్‌గ్రౌండ్ విభాగాలలో కనీసం 190 పనిదినాలు లేదా ఓపెన్‌కాస్ట్ గనులు లేదా ఇతర విభాగాలలో 240 పనిదినాలు పూర్తి చేసి ఉన్నట్లయితే వారు రెగ్యులరైజేషన్‌కు అర్హులు. అర్హులైన కార్మికుల జాబితాలను ఈ నెల 23 లోగా సమర్పించాలని ఏరియా జనరల్ మేనేజర్లకు సూచించారు. ఉద్యోగులు క్రమం తప్పకుండా హాజరు కావడం వల్ల ఉత్పత్తి, ఉత్పాదకత మెరుగుపడటంతో పాటు, కంపెనీ అందించే వివిధ సంక్షేమ పథ కాలను కూడా వారు సద్వినియోగం చేసుకోగలు గుతారని పేర్కొంది.

కంపెనీలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణ మరియు హాజరును పాటించాలని, అలాగే ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచే దిశగా కృషి చేయాలని సింగరేణి సిఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. క్రమం తప్పకుండా హాజరు కావడం రెగ్యులరైజేషన్ మరియు ప్రమోషన్లకు మార్గం సుగమం చేస్తుందని, అయితే విధులకు ఎక్కువ కాలం గైర్హాజరు కావడం వారి ఉద్యోగాన్ని ప్రమాదంలో పడేస్తుందని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యవసాయ విస్తరణ సంస్థకు ఎక్సలెన్స్

తెలంగాణ సంస్థకు కేంద్రం మరో అరుదైన గుర్తింపు

హైదరాబాద్,నవంబరు 7, ప్రభాతవార్త: హైద రాబాద్ లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వ హణ సంస్థ (మేనేజ్)కు కేంద్ర ప్రభు త్వం నుంచి గొప్ప గుర్తింపు లభించింది. కేంద్ర నైపుణ్యా భివృద్ధి, పారిశ్రామికవేత్తల మంత్రిత్వ శాఖ ఎంఎస్‌డీఈ వ్యవసాయ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా ఈ సంస్థను గుర్తించింది. ఈ మేరకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, మేనేజ్ డైరెక్టర్ జనరల్ సంజయ్ కుమార్ అగర్వాల్‌కు గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ గుర్తింపు మూడేళ్లపాటు అమల్లో ఉంటుంది. 1987లో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన మేనేజ్ దేశంలో వ్యవసాయ విస్తరణ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. రాజేంద్రనగర్‌లో ఉన్న ఈ సంస్థ శిక్షణ, కన్సల్టెన్సీ, పరిశోధన, విద్యా కార్యక్ర మాలు, సమాచార సేవలు అందిస్తోంది. అగ్రిబిజి నెస్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా పీజీడీఎంఏబీఎం, వ్యవసాయ విస్తరణ నిర్వహ ణలో పీజీ డిప్లొమా వంటి కోర్సులు నిర్వహి స్తోంది. అగ్రి క్లినిక్స్ అండ్ అగ్రిబిజినెస్ సెంటర్స్ పథకం, డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ వంటి జాతీయ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ గుర్తింపు వ్యవసాయ రంగంలో నైపుణ్యా భివృద్ధి కార్యకలాపాలను విస్తరించడానికి, సంస్థాగత సామర్థ్యాలను పెంపొందించడానికి, పారిశ్రామికవే త్తలను ప్రోత్సహించడానికి దోహద పడుతుందని మేనేజ్ డీజీ సంజయ్ కుమార్ అగర్వాల్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం నైపుణ్యం కలిగిన, సామర్థ్యం గల, వ్యవసాయ వ్యాపా రవేత్తలను తీర్చిదిద్దాలనే దృష్టితో ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందన్నారు. వ్యవసాయ వృత్తి నిపుణులు, యువ వ్యాపారవేత్తలకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం అందించేందుకు మేనేజ్ ఇప్ప టికే విస్తృతంగా పనిచేస్తోందన్నారు. ఈ గుర్తింపు సంస్థకు మైలురాయిగా నిలుస్తుం దని, వ్యవ సాయ రంగంలో నైపుణ్యాభివృద్ధి, కార్యకలా పాలను మరింత బలోపేతం చేస్తుందని అభిప్రా యపడ్డారు.దేశవ్యాప్తంగా రైతులకు, విస్తరణ అధి కారులకు, వ్యవసాయ వ్యాపారులకు మెరుగైన శిక్షణ,మార్గదర్శకత్వం అందించేందుకు ఈగుర్తిం పు కొత్త అవకాశాలు తెరుస్తుందని వెల్లడించారు.

కొచ్చిలో జంతర్ మంతర్ తరహా నిరసన..

సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్



కొచ్చి, నవంబరు 7: ఎన్నికల ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఉపసం హరించుకోవాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ శనివారం కేరళలోని కొచ్చిలో నిరసన ర్యాలీ నిర్వహించింది. పార్టీ చేపట్టిన కొచ్చిలో జంతర్ మంతర్ ప్రచారంలో భాగంగా మెరైన్ డ్రైవ్‌లో ఈ ర్యాలీ జరిగింది. నటుడు ప్రకాశ్ రాజ్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసనలో సుమారు 500 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపింది. నిరసనకారులు జాతీయ జెండాలను చేతబూని, ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

గత నెలలో ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన ప్రదేశంగా ఢిల్లీ పోలీసులు రద్దు చేసిన నేపథ్యంలో అక్కడికి ప్రవేశించారనే ఆరోపణలతో సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను అరెస్టు చేశారు. అనంతరం ఢిల్లీలో పార్టీ ప్రకటించిన తిరంగా మార్చ్‌కు ముందుగా దీప్కేను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిరసనకారులను ఉద్దేశించి దీప్కే మాట్లాడుతూ దేశంలో స్వతంత్ర, నిష్పాక్షిక ఎన్నికల వ్యవస్థ ఏర్పడే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అరెస్టులు ఎదురైనా దేశవ్యాప్తంగా జాతీయ జెండాను చేతబూని ముందుకు సాగుతానని తెలిపారు. ఈ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినం దుకు నన్ను జైలుకు పంపించారు. నా ఇద్దరు సోదరులు సౌరవ్, ఆశులను కూడా ఇదే కారణంతో జైలుకు పంపించారు.

బ్రిటిష్ పాల నలో ఉన్న సమయంలో తప్ప, భారతదేశంలో చివరిసారిగా ఇలాంటి పరిస్థితి ఎప్పుడు ఎదురైందో గుర్తు చేసుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు. నరేంద్ర మోడీకి ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. ఈ త్రివర్ణ పతాకాన్ని దేశంలోని ప్రతి ప్రాంతానికి తీసుకెళ్తాను. నన్ను అరెస్టు చేయాలనుకుంటే ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ లేదా తమిళనాడులో ఎక్కడైనా అరెస్టు చేయవచ్చు. దేశంలోని ప్రతి ప్రాంతంలో నన్ను అరెస్టు చేయండి. అయినా నేను మళ్లీ తిరిగి వచ్చి ఈ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తానని దీప్కే స్పష్టం చేశారు.

బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ అనే ముగ్గురు నాయకుల ఆశయాల పునాదులపైనే దేశం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా దీప్కే మాట్లాడుతూ ఇది ప్రజల నిరసన. నిర్వాహకుల ఆహ్వానం మేరకు, అలాగే ప్రకాశ్ రాజ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చాను. గతంలో చెప్పినట్లుగానే, భారతదేశంలో స్వతంత్ర, నిష్పాక్షిక ఎన్నికల వ్యవస్థ ఏర్పడే వరకు జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

హౌసింగ్ బోర్డుకు ఆర్టీసీ భూములు: జీఓ జారీ

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: హైద రాబాద్ నడిబొడ్డున ఆర్టీసీకి ఉన్న అతి విలువైన భూములను సంస్థ భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఇతర వాటికి మళ్లిస్తోంది. ఇందులో భాగంగా హైదరా బాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్ వద్ద గల ముషీరాబాద్ మండలం జాంబిస్తాన్‌పూర్‌లోని 6 ఎకరాల 15 గుంటల ఆర్టీసీ భూమిని తెలంగాణ హౌసింగ్ బోర్డు (టీజీహెచ్‌బీ)కి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ భూమిలో అత్యల్పాదాయ, మధ్య ఆదాయ వర్గాలకు ఇండ్లు నిర్మించి ఇవ్వనుంది. ఈ మేరకు రెవెన్యూ (ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్-III) శాఖ జీవో చేసింది. ముషీరాబాద్ మండలం జాంబిస్తాన్‌పూర్ గ్రామ పరిధిలోని వార్డు నంబర్ 154లో బ్లాక్-ఏ, సీ, డీకి చెందిన పలు సర్వే నంబర్లలో ఈ భూములున్నాయి. జాంబిస్తాన్‌పూర్ డిపో, ఆర్టీసీ ఎక్స్ రోడ్డుకు సమీపంలోని ఈ భూమి ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నది. మొత్తం 6.15 ఎకరాల్లో 0.25 గుంటల భూమిని ప్రతిపాదిత భూమి నుంచి మానిటైజేషన్ కోసం కేటాయించారు. మిగిలిన భూమిని గృహ నిర్మాణ కార్యక్రమానికి వినియోగించనున్నారు. పైలట్ ప్రాజెక్టుగా 12వేల ఇళ్ల నిర్మాణ బాధ్యతను తెలం గాణ హౌసింగ్‌బోర్డుకు ప్రభుత్వం అప్ప గించింది. ఈ నేపథ్యంలో జాంబిస్తాన్‌పూర్‌లో భూమి కేటా యింపు ప్రాధాన్యం సంతరించుకుంది. భూమి కేటాయింపునకు సంబంధించి అవసరమైన చర్య లు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్, భూ పరిపాలన ప్రధానకమిషనర్‌ను ఆదేశించింది.

అల్లం బుచ్చవ్వ మరణం పట్ల కెసిఆర్ సంతాపం

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: తెలంగాణ సాహిత్యం ,జర్నలిజం రంగాల్లో ప్రముఖులైన అల్లం రాజయ్య,అల్లం వీరయ్య, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, సీనియర్ సంపాదకుడు, తెలంగాణ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు, అల్లం నారాయణల... మాతృమూర్తి అల్లం బుచ్చవ్వ మరణం పట్ల మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంతాపం ప్రకటించారు. సాహిత్య, జర్నలిజం రంగాల్లో తమదైన ముద్ర వేసి, రాష్ట్ర సాధన ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించిన ముగ్గురు కుమారులను తెలంగాణకు అందించిన మాతృమూర్తి అల్లం బుచ్చవ్వ అని కేసీఆర్ తెలి పారు. తల్లిని కోల్పోయి శోకతప్త హృదయులైన అల్లం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు, కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



ధనత్రయోదశి రోజున గోల్డ్,సిల్వర్ రష్

ముంబయి, నవంబరు 7: ధనత్రయోదశి పర్వదినం వేళ నిన్న స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు, నేడు మళ్లీ ఊపందుకున్నాయి. శనివారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర ఏకంగా రూ.1,806 మేర పెరిగింది. పండుగ వేళ శుక్రవారం ధరలు తగ్గడంతో ఊరట చెందిన వినియోగదారులకు, తాజా పెంపు కొంత నిరాశను మిగిల్చింది. తాజా మార్పులతో హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,450కి చేరింది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,31,490 వద్ద కొనసాగింది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర సైతం పెరిగి తులం రూ.1,07,580గా నమోదైంది. హైదరా బాద్‌తో పాటు తెలంగాణలోని వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లోనూ ఇవే ధరలు అమలవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిణామాలు, డాలర్ విలువ వంటి అంశాల ప్రభావంతో బంగారం ధరల్లో నిత్యం మార్పులు సంభవిస్తుంటాయి. బెంగళూరు, కోల్‌కత్తా, ఢిల్లీ, ముంబయి నగరాల్లో ఇదే ధరలు కొనసాగుతున్నాయి. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంధర రూ.1,43,340వద్ద ట్రేడ్ అయింది. ఇక వెండిధరల పరంగాచూస్తే కిలో వెండి రూ.2.05లక్షలుగా కొనసాగుతోంది. ఇవేధరలు ఢిల్లీ, కోల్‌కత్తా, బెం గళూరు, హైదరాబాద్,చెన్నైనగరాల్లో కొనసాగాయి. కొనుగోలుదారుల్లో నిరా శపెరిగినా కొనుగోళ్లు మాత్రం సజావుగానే సాగాయని ట్రేడర్లు చెపుతున్నారు.

బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్‌లో రక్షణమంత్రి దీపావళి వేడుకలు



కోల్‌కత్తా,నవంబరు 7: రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత వాయుసేన సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. పశ్చిమబెంగాల్ లోని బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్‌లో నిర్వహించిన వేడుకల్లో సైనికులకు ఆయన మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత వైమానిక దళ సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. మన సాయుధ దళాలు సరిహద్దుల్లో రేయింబవళ్లు కాపలాగా ఉండటం వల్లే, దేశ ప్రజలు ప్రతి పండగను ఆనందంగా, స్వేచ్ఛగా జరుపుకొంటున్నారని తెలిపారు. వారు చూపే ధైర్యం, నిస్వార్థ సేవకు యావత్ ద

కర్తవ్య నిష్ఠకు తార్కాణం అద్వానీ



ప్రధాన మంత్రి నరేంద్రమోడీ

శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ...

భారత రాజకీయ చరిత్రలో పరిచయం అవసరం లేని పేరు. ఈ నవంబరు 8న ఆయన శతాయుష్కుల జాబితాలోకి చేరనున్నారు. ఈ ఏడాది ఆయన నూరవ పుట్టిన రోజు, దీపావళి పండుగతో జమిలిగా రావడం విశేషం. శ్రీరామ ప్రభువు విజయానికి, వెలుగు దివ్వెకు ప్రతీక అయిన ఈ పండుగ సమయం, జనసంఘ్ ఆవిర్భావానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వజయంతి, ఇటీవలే ఆర్ఎస్ఎస్ శతవసంతోత్సవం నిర్వహించుకోవడం తదితరాలన్నీ ఈ సంవత్సరం ఆయన జన్మదినంతో ముడిపడటం ముదావహం. ఆధునిక భారత చరిత్రలోని అనేక కీలక ఘట్టాలతో పెనవేసుకున్న సుదీర్ఘ జీవితం శ్రీ లాల్ కృష్ణ అద్వానీది. శ్రీ అద్వానీ 1927 నవంబరు 8న దేవ్ దీపావళి పర్వదినాన జన్మించారు. అటుపైన 1947లో తరుణ ప్రాయంలోనే సింధు ప్రాంతంలోని తన చిరపరిచిత ప్రపంచాన్ని వీడి రావాల్సిన దుస్థితిని, వేదనను అనుభవించారు. అయినప్పటికీ, చేదు అనుభవాలకు తావు లేకుండా శూన్యం నుంచి తన జీవిత పునరుద్దీపన చేసుకున్నారు. కఠిన పరిస్థితుల్లోనూ ఆద్యంతం పునర్నిర్మించగల ఈ లక్షణం, సామర్థ్యం ఆయనలో సహజాతాలు. జన సంఘ్‌ను బలోపేతం చేసే వేళ, భారతీయ జనతా పార్టీకి (బీజేపీ) రూపురేఖలు దిద్దే సమయాన ఆయనలోని ఈ లక్షణాలే కీలక పాత్ర పోషించాయి. ఆయన 1989లో పార్టీ అధ్య క్షుడిగా బీజేపీకి సారథ్యం వహించినపుడు లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ బలం 400 స్థానాల నుంచి 200కన్నా దిగువకు పతనమైంది. ఆ తర్వాత 1996లో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించింది. శ్రీ అద్వానీ పార్టీలో తర తరాల కార్యకర్తలను తీర్చిదిద్దడంతోపాటు 'దేశమే ప్రధానం' సూత్రం ప్రాతిపదికగా పార్టీకి బలమైన పునాది వేశారు. ఒక నాయకుడిగా శ్రీ అద్వానీ విశిష్టతను తెలిపే రెండు ప్రత్యేక లక్షణాలను మనమిప్పుడు గుర్తు చేసుకోవాలి. మొదటిది ఆయనకుగల సైద్ధాంతిక స్పష్టత మేధాపరమైన పదును. ఇది ఆయన రచనల్లో, ప్రసంగాల్లో స్పష్టంగా కనిపిస్తూంటుంది. ఆయన రూపొందించిన జనసంఘ్, బీజేపీ తీర్మానాలు నేటికీ అధ్యయనార్హమే. ఆయన ఇంటర్వ్యూలు ఎంతో లోతుగా, సూటిగా ఉండేవి. రెండోది భారత రాజకీయాల్లో దీర్ఘకాలం కొనసాగిన మిథ్యా లౌకిక వాదాన్ని ఎండగట్టడంలో ఆయన చాతుర్యం. శ్రీ అద్వానీ తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను ఎంతో శ్రద్ధతో, కర్తవ్య నిష్ఠతో నిర్వర్తించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా, ఆయన తొలుత రాజస్థాన్‌లోని వివిధ ప్రాంతాల్లో పనిచేశారు. అక్కడి నుంచి దేశ రాజధానికి వచ్చి, శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయితో కలిసి పనిచేయడం ప్రారంభించారు. ఇద్దరూ రాజకీయ దిగ్గజాలే అయినా, దశాబ్దాల పాటు పరస్పర పోటీదారులుగా మారకపోవడం స్ఫూర్తిదాయకం. అదే సమయంలో పరస్పర సహకారంతో పార్టీ ఉత్థానానికి కృషి చేయడం భారత రాజకీయ చరిత్రలో అత్యంత అరుదైన అంశం. అద్భుత నాయక ద్వయానికి సజీవ నిదర్శనమైన శ్రీ అద్వానీ, శ్రీ అటల్ భారత రాజకీయాల దశదిశలను మార్చివేశారు. శ్రీ అద్వానీ తన జన్మస్థలం వీడి ఢిల్లీ చేరేనాటికి దేశ విభజన పర్యవసాన ఘోరాల నుంచి నగరం అప్పుడప్పుడే కోలుకుంటోంది. ఈ నేపథ్యంలో ఆయన జనసంఘ్ బలోపేతం లక్ష్యంగా తన వంతు కృషిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో ఆయన 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ఛైర్మన్ అయ్యారు. అక్కడ శ్రీ విజయ్ కుమార్ మల్హోత్రా (ఆ తర్వాత ఈయన చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ అయ్యారు)తో కలిసి పనిచేశారు. శ్రీ అద్వానీ పార్లమెంటరీ ప్రస్థానం 1970లో ప్రారంభమైంది. ఆయన చేపట్టిన కార్యక్రమాలు రాజకీయ వర్గాలన్నిటి ప్రశంసలూ పొందాయి. ఎంపీగా, ఆ తర్వాత ఉభయ సభలలో ప్రతిపక్ష నేతగానే కాకుండా అధికార పక్షంలో ఉన్నప్పుడు కూడా తనదైన ముద్ర వేశారు. పార్లమెంటరీ బాధ్యతల్లో తలమునకలైనప్పటికీ, దేశవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రజలతో మమేకమయ్యే వారు. లోక్‌సభకు 1991 నాటి ఎన్నికలు నాకింకా స్పష్టంగా గుర్తున్నాయి. శ్రీ అద్వానీ అప్పట్లో



శ్రీ లాల్‌కృష్ణ అద్వానీ

రెండు స్థానాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. వాటిలో ఒకటి గాంధీనగర్ కాగా, గుజరాత్ తో ఆయనకు అప్పటికే అనుబంధం ఉంది. దేశ విభజన తర్వాత ఆయన తండ్రి కచ్‌లో స్థిరపడ్డారు. శ్రీ అద్వానీ గుజరాత్ నుంచి రాజ్యసభకూ ప్రాతినిధ్యం వహించారు. కాబట్టి, గాంధీనగర్‌లో పోటీ అంటే ఒకరకంగా సొంత గూటికి తిరిగి రావడం లాంటిది. బీజేపీ సంస్థలో భాగస్వా మిని కాబట్టి, ఆయన సమర్పించాల్సిన పత్రాలను సిద్ధం చేయడం సహా ప్రచారం లోనూ సహాయపడే గౌరవం నాకు దక్కింది. ఆ తర్వాత కూడా గాంధీనగర్ ప్రజలు ఆయనను పలుమార్లు తమ ప్రతినిధిగా పార్లమెంటుకు పంపారు. అక్కడి ఓటరుగా అనేక సార్లు ఆయనకు ఓటు వేసే గౌరవం నాకు లభించింది. శ్రీ అద్వానీ తన నియోజకవర్గంపై చూపిన శ్రద్ధ, బాధ్యతల నిర్వహణ నుంచి మనం నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. శ్రీ అద్వానీ జీవితంలో ఎమర్జెన్సీ ఓ కీలక మలుపు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ పోరాటాన్ని ఆయన ముందుండి నడిపిం చారు. నాటి అనుభవాలను 'ఎ ప్రిజనర్స్ స్క్రాప్‌బుక్' పేరిట రాసిన పుస్తకంలో ఆయన అందరితోనూ పంచుకు న్నారు. అందులోని 'ఎ టేల్ ఆఫ్ టూ ఎమర్జెన్సీస్' అనే ఒక భాగం 1975 జూన్‌లో భారత్‌లో సంభవించిన పరిణామాలతో, 1933 నాటి నాజీ జర్మనీలో సంఘట నలకు గల అద్భుత సారూప్యాన్ని కళ్లకు కడుతుంది. శ్రీ అద్వానీ చిచ్చరపిడుగు వంటి ప్రతిపక్ష నేత.. అంతేకాదు.. అద్భుత పరిపాలకుడు కూడా. జనతా పార్టీ 1977లో ప్రభుత్వం ఏర్పాటు చేసినపుడు శ్రీ అద్వానీ సమాచారప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ శాఖలో ఆయన పనితీరు అత్యంత ప్రభావశీలమైనదిగా పరిగణనలోకి వచ్చింది. అటుపైన ఉప ప్రధానమంత్రిగా, దేశంలో అత్యధిక కాలం హోంశాఖ బాధ్యతలు నిర్వర్తించిన నేతగా దేశ భద్రత వ్యవస్థ బలోపేతంలో కీలక పాత్ర పోషించారు. మన భద్రత దళాల జీవితాలను మెరుగుపరచడంలో ఆయన కృషిని ఇప్పటికీ ఎంతో ఆప్యాయంగా స్మరించు కుంటారు. ఉగ్రవాదంపై ఆయన తీసుకున్న నిర్దంద్వ వైఖరి వల్లనే భారత్ అత్యంత పటిష్ట ఉగ్రవాద నిరోధక చట్టం చేయగలిగింది. శ్రీ అద్వానీ జీవితంలో సోమనాథ్ నుంచి అయోధ్య వరకూ రథయాత్ర నిస్సందేహంగా ఒక చారిత్రక ఘట్టం. భారత సమాజ గమనాన్ని ఆ యాత్ర సన్మార్గంలోకి మళ్లించింది. ఈ యాత్రపై సమాలోచన దశ నుంచి పూర్తిస్థాయి అమలు దాకా నాకూ భాగం దక్కడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. యాత్ర ప్రారంభమైనప్పుడు నేను కూడా సోమనాథ్‌లో ఉండటం ప్రత్యేక అనుభవాన్ని చ్చింది. ఏదైనా యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నదే. ఎందుకంటే నిరంతర పయనం, ఎక్కువ గంటల పని, శారీరక ఓర్పు, అలసటలోనూ ఏకాగ్రత వీడని సామర్థ్యం అవసరం. శ్రీ అద్వానీ వీటన్నిటికీ ప్రతి రూపం. బీహార్‌లో శ్రీ అద్వానీ అరెస్టు నాటి బాధాకర జ్ఞాపకాలు కూడా నా మదిలో ఇంకా మెదలుతున్నాయి. ఆ తర్వాత గుజరాత్‌లో చిమన్‌భాయ్ పటేల్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరణతో మన సిద్ధాంతంతోపాటు రామ మందిరం విషయంలో ఎప్పటికీ రాజీ ఉండదనే వైఖరి స్పష్టమైంది. మన సీనియర్ నాయకులు, కార్యకర్తలు చాలామంది ఏదేమైనప్పటికీ రామ మందిర నిర్మాణం పూర్తి చేస్తామని ప్రమాణం చేశారు. ఆయన కల నెర వేరింది. శ్రీ అద్వానీలో ప్రశంసించదగిన గుణాలెన్నో ఉన్నాయి. ఇందుకు తొలి ఉదాహరణ ఆయన నిరాడంబరత్వం. నవ నిర్మాణ ఉద్యమం తర్వాత శ్రీ అద్వానీ జునాగఢ్‌కు వచ్చారు. అక్కడ కాంగ్రెస్ పార్టీకి తిరస్కారం ఎదురైన అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని సిద్ధంచేస్తూ, సాధారణ కార్యకర్తలా నెల రోజులు మెలిగారు. జన జీవనంలో నిజాయితీ అంటే ఎలాంటిదో ఆయన ఆచరణాత్మకంగా చూపారు. పరిచయ స్తులందరూ ఆయనను పుస్తకాల పురుగుగా అభివర్ణిస్తారు. ఆయనతో సమయం గడిపేవారికి వార్తా పత్రికలను ఎంత జాగ్రత్తగా చదువుతారో బాగా తెలుసు. సినిమా, నాటకాలకు అభిమానిగానే కాకుండా ఉత్సాహభరిత సినీ విమర్శకుడిగానూ ఆయన ప్రసిద్ధులు. 'మై కంట్రీమై లైఫ్' పేరిట ఆయన రాసిన పుస్తకంలో శ్రీ అద్వానీలోని చారిత్రక స్పృహ, దాన్ని పరిరక్షించాలనే తపన ప్రస్ఫుటమవుతాయి. శ్రీ అద్వానీ సదా సింధీ సంస్కృతితో సంబంధాలు నెరపే వారు. లేహ్ సమీపం లోని సింధు దర్శన్ పూజను ప్రాచుర్యంలోకి తేవడం ఆయన కృషిలో మరొక భాగం. శ్రీ అద్వానీ, జార్జి ఫెర్నాండెజ్‌లతో కలసి నేను స్వయంగా ఆ పూజలో పాల్గొ న్నాను. శ్రీ అద్వానీ సతీమణి శ్రీమతి కమలా అద్వానీ ప్రస్తావన లేకుండా ఆయన అద్భుత జీవన ప్రస్థానంపై వివరణ అసంపూర్ణమే! ఆయన ప్రజా జీవిత మంతటా నిరంతర శక్తికి, మద్దతుకు ఆమె మూలస్తంభంగా నిలిచారు.ఆయన సేవలకు కృతజ్ఞతా పూర్వకంగా దేశ ప్రజానీకం 2024లో ఆయనను 'భారతరత్న' పురస్కారంతో సత్కరించారు. ప్రజాభిమానం చూరగొన్న శ్రీ అద్వానీ తన జీవితంలో వందో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఆయన ఆయు రారోగ్యాలతో వర్ధిల్లుతూ ఎప్పటి లాగానే మనందరికీ స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని ఆ దైవాన్ని ప్రార్థిస్తున్నాను.

పంజాబ్

ముప్పేట పోరు!

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. పంజాబ్‌లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీ అయిన ఆప్ ఎన్నికల్లో గట్టెక్కడానికి ఆపసోపాలు పడుతోంది. గతంలో తనకు కంచుకోటగా ఉన్న రాష్ట్రాన్ని తిరిగి సాధించడానికి కాంగ్రెస్ సర్వశక్తులు సమీకరిస్తుండగా, ఆ రెండు పార్టీలను పక్కకు జరిపి ఈసారి ఎలాగైనా పంజాబ్‌పై పట్టు సాధించాలని బిజెపి కూడా ఉవ్విళ్లూరుతోంది. ఇలా మూడు పార్టీల ముప్పేట పోరుతో రాజకీయం రసకందాయంలో పడింది. గత బుధవారం సంగ్రూర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తూ ఈసారి కచ్చితంగా తమ పార్టీకే అధికారమని ఘంటాపథంగా చెప్పారు. ఆయన ఆప్‌పై చేసిన దండయాత్ర చూస్తే కాంగ్రెస్ వ్యూహం ఎంత పటిష్టంగా ఉన్నదో అర్థమవుతుంది. గతవారం ఆప్‌కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు హర్మీత్ సింగ్, చేతన్ సింగ్, కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ హఠాత్తుగా పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఆప్ మొదటి జాబితాలో తమకు స్థానం దొరికనందుకు నిరసనగా వారు పార్టీ నుంచి వెళ్లిపోయినట్లు చెబుతున్నారు కానీ అసలు కారణాలు వేరే ఉన్నట్లు తెలుస్తోంది. బిజెపి వ్యూహంలో భాగంగానే వారు పార్టీ మారారనీ, మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా ఆప్ నుంచి బయటకు వెళ్తారని కూడా తెలుస్తోంది. 2022 లో ఆప్ 42శాతం ఓట్లతో, 92 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఢిల్లీ తర్వాత ఆప్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రం ఇదే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చినసీట్లు 18 మాత్రమే. ఓట్ల శాతం కూడా 23కు పడిపోయింది. ఇక బిజెపి సీట్లు ఇంకా తక్కువగా రెండు మాత్రమే. కానీ నవంబరు మొదటి వారంలో విడుదలైన తాజా సర్వేల ప్రకారం చూస్తే ఆప్ ఓట్ల శాతం 23కు పడిపోయినట్లు తెలుస్తుంది. అదే సమయంలో కాంగ్రెస్‌కు మూడు శాతం పెరిగి 26శాతానికి చేరగా, బిజెపికి మాత్రం అధికంగా 18శాతానికి పెరిగినట్లు కనిపిస్తుంది. ఈ అంచనాలు మారిపోవచ్చు కానీ.. మొత్తం మీద బిజెపి పరిస్థితి బాగా మెరుగుపడినట్లే తెలుస్తుంది. సిఎం భగవంత్ సింగ్ మాన్ పట్ల వ్యతిరేకత ఇటీవల బాగా పెరిగిందనీ, ఆప్ రేటింగ్ పడిపోవడానికి అదే కారణమనీ అంటున్నారు. సిఎంఇఇ సర్వే ప్రకారం కాంగ్రెస్ ఓట్ల శాతం 40కి పెరిగే అవకాశం ఉండగా, బిజెపికి 20 శాతానికి పైగా పెరగవచ్చని తెలుస్తోంది. ఈ అంచనాలు ఎలా ఉన్నా, ఆప్ స్వయంకృతాపరాధం వల్ల ఈసారి ఓట్లు, సీట్లు బాగా తగ్గవచ్చన్నది మాత్రం వాస్తవం. పంజాబ్‌లో డ్రగ్స్ సమస్య చాలా ఎక్కువగా ఉండడం వల్ల ఆప్‌కు గట్టి ఎదురు దెబ్బ తగలవచ్చని భావిస్తున్నారు. రాహుల్ గాంధీ సంగ్రూర్ సభలోనే గాక పంజాబ్ గురించి ఎక్కడ ప్రస్తావించినా మాన్ అవినీతిని, మాదక ద్రవ్యాల ప్రభావాన్నే హైలైట్ చేస్తున్నారు. సిఎం స్వయంగా మత్తుకు బానిస అనీ, అందుకే డ్రగ్స్‌ను ఆయన నిరోధించలేకపోతున్నారనీ విమర్శిస్తున్నారు. ఇటువంటి ప్రచారం ప్రభావం ఓటర్లపై అధికంగానే పడవచ్చు.అలాగే నిరుద్యోగం, రైతు సమస్యలు కూడా పంజాబ్‌లో ఎక్కువే. యువత ఇప్పుడు ఆప్ కంటే కాంగ్రెస్ వైపే ఎక్కువ ఆకర్షితులవుతున్నట్లుగా చెబుతున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ కూడా పలు కుంభకోణాల్లో చిక్కుకోవడం, ఢిల్లీలో అధికారం కోల్పోవడం ఆ పార్టీకి మరికొన్ని మైనస్ పాయింట్లు. అలాగే కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి నుంచి ఆప్ బయటకు వచ్చిన తర్వాత తనదంటూ ప్రత్యేకమైన ఆందోళన ఏదీ జరపలేకపోయింది. 'సర్' కు వ్యతిరేకంగా ఆప్ మాట్లాడినా, అదే అంశంపై ఇండియా కూటమి భారీ ఆందోళనలు జరుపుతూండడంతో ఆప్ 'వాయిస్' అంతగా వినబడని పరిస్థితి ఏర్పడింది. ఆప్‌లో అంతర్గత విభేదాలు పెరగడం వల్ల జాట్ సిక్కులు, దళితులకు దూరమవుతున్నట్లు కూడా చెబుతున్నారు. రాష్ట్రంలో జాట్ సిక్కులు దాదాపు 22 శాతం ఉండగా, దళితులు 31 శాతం వరకు ఉన్నారు. సిఎం భగవంత్ మాన్ జాట్ సిక్కు కావడంతో ఆ వర్గం మద్దతు ఇంతకాలం బాగానే లభించినా, ఇప్పుడు వారు కూడా ఆప్‌కు దూరమవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో చరణ్ జిత్ సింగ్ చన్నీని సిఎం ను చేసినా దళితుల ఓట్లను కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోయింది. ఇప్పుడు ఆ ఓట్లు మళ్లీ కాంగ్రెస్ ఖాతాలోకి చేరే అవకాశాలు ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. దళితులకు ఆప్ ఇచ్చిన హామీలు అమలు కాలేదనీ, అందువల్ల వారు ఈసారి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపవచ్చనీ తెలుస్తోంది. జాట్ సిక్కులు, దళితులు దూరమైతే ఆప్ ఓట్ల శాతం సగంపైగా పడిపోయే అవకాశం ఉంది. ఆప్ పై పెరుగుతున్న అపనమ్మకం వల్ల మారే ఓట్లు బిజెపి వైపు కంటే కాంగ్రెస్ వైపే ఎక్కువగా పడవచ్చని కూడా అంటున్నారు. గత ఐదేళ్లుగా ఆప్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి ఏమీ లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రత్యామ్నాయం కోసం చూసేవారు కాంగ్రెస్ కంటే బిజెపి వైపే మొగ్గు చూపుతారనే వాదన కూడా ఉంది. బిజెపి కూడా తన ఓటు బ్యాంకును గణనీయంగా పెంచుకొనడంతో ఈ ఎన్నికల్లో ప్రధానంగా పోటీ ఆ రెండు పార్టీల మధ్యనే ఉంటుందని చెబుతున్నారు. ఆ రెండు పార్టీలు ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. ఆప్ 40 మంది పేర్లను ప్రకటించింది కానీ వారు రకరకాల అసంతృప్తులతో కనిపిస్తున్నారు. ఈ కారణంగా ముందు ముందు సమీకరణాలు మారవచ్చు. కాంగ్రెస్, బిజెపి తమ అభ్యర్థులను ప్రకటిస్తే ఈ విషయంపై ఓ స్పష్టత లభిస్తుంది. ఈసారి ఆప్ 60 సీట్లు పైగా కోల్పోతుందనీ, ఆ మేరకు కాంగ్రెస్, బిజెపి సీట్లు పెరుగుతాయనీ అంటున్నారు. ఏది ఏమైనా పంజాబ్ లో ఈసారి రాజకీయ తుఫాన్ లే ప్రజలు చూడబోతున్నారని చెప్పాలి.



భగవంత్ మాన్

పరాగ్వే

వెంటాడిన పదవీచ్యుతి!

గన్ని మోహన్

మధ్యప్రాచ్యంలో నెలకొన్న రాజకీయ ఆర్థిక సంక్షోభాలు ఇప్పుడు దక్షిణ అమెరికా దేశాలకు కూడా ఎగబాకాయి. అయితే జెన్‌జీ వంటి ఉద్యమాలు లేకపోయినా ఈ చిన్న దేశంలో ప్రజలే తిరుగుబాటుకు నడుం బిగించారు. 6.5మిలియన్ల జనాభా ఉన్న ఈచిన్న దేశం దక్షిణ అమెరికా దేశాల్లో కేంద్రీకృత ప్రాంతంలో ఉంది. బొలీవియా, బ్రెజిల్, అర్జంటీనా దేశాల సరిహద్దులుగా ఉన్న ఈ దేశం ఒకవిధంగా దక్షిణఅమెరికాకు గుండెకాయగా పరిగణిస్తారు. అలాంటిది ఉన్నట్లుండి ఒక్కసారిగా అధికార మార్పిడి జరిగింది. ఆర్థికసంక్షోభం కారణంగా రాజకీయ సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. అధ్యక్షుడు శాంటియాగో పెనాను పదవి నుంచి తొలగించేందుకు ఆ దేశ సెనేట్ ఓటు వేసింది. ఓటింగ్ జరిగిన కొద్దినిమిషాల్లోనే ఆయనను గృహ నిర్బంధంలో ఉంచారు. వెనువెంటనే మాజీ ఉపాధ్యక్షుడు పెట్రో లియా నా దేశ కొత్త అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టడం చకచకా జరిగిపోయాయి. మొత్తం 45 మంది సెనేట్ సభ్యుల్లో ఒక్కరు మినహా 44 మంది పెనాకు వ్యతిరేకంగా ఓటువేయడంతో ఆయన పదవీచ్యుతి, వెంటనే గృహనిర్భంధంలోకి తీసుకుని పాలన మార్పిడికి ప్రజలు ఓటువేసారనే చెప్పాలి. దేశంలోఉన్న అతిపెద్ద బ్యాంకు యుయెనో పతనంతో తలెత్తిన ఆర్థిక సంక్షోభం, దానితో పెనాకు ఉన్న సంబంధాల నేపథ్యంలో సొంత పార్టీకి చెందిన కొందరు నేతలు కూడా ఆయనకు వ్యతిరేకంగా నిలిచారు.అంతకుముందు రోజే పెనా రాజీనామాకు సిద్ధమని ప్రకటించినప్పటికీ అభిశంసన ప్రక్రియ కొనసాగింది. ప్రభుత్వంతో సంబంధాలున్న ప్రముఖ డిజిటల్ బ్యాంకు కుప్పకూలడంతో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు చేపట్టారు. ఖాతాదారుల పొదుపు సొమ్ము నిలిచిపోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.ఈ నేపథ్యంలో ఈవారాంతంలోనే పెనా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించినా ఆయనపై అభిశంసనకు దిగారు.కొద్ది నిమిషాల్లోనే దిగువ సభలో 780 ఓట్లతో ఆయనపై అభిశంసన తీర్మానం ఆమోదంపొందింది. అనంతరం ఆరోపణలను సెనేట్‌కుపంపించారు. మరుసటి రోజే సెనేట్ ఆయనను పదవి నుంచి తొలగించింది. సోషలోమీడియా వేదికగా విడుదల చేసిన వీడియోలో పెనా మాట్లాడుతూ దేశ స్థిరత్వం, సామాజిక శాంతి, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ కోసమే తాను పదవి నుంచి వైదొలుగుతున్నానని,దేశానికి మరింత నష్టంజరగకుండా, పరాగ్వే ప్రజలకు ప్రశాంతత కల్పించేందుకునేను రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చినా పాలకపక్షం పదవీచ్యుతికే మొగ్గుచూపించింది. తనఉనికి వల్ల దేశంలో మరింత విభజనలేదా అస్థిరత ఏర్పడాదని కోరుకోవడం లేదని, వ్యక్తిగత భవిష్యత్తు కంటే దేశప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం నాబాధ్యత అని పేర్కొన్నారు.పరాగ్వే ప్రజలుగా మనమంతా ఒక్కటై మన సంస్థలను పునర్నిర్మించుకోవాలి.ప్రజల్లో విశ్వాసాన్ని తిరిగి నెలకొల్పాలి. ప్రస్తుత సమాధానాల కోసం ఎదురుచూస్తున్న బాధితుల ఆవేదనను విస్మరించకుండా, వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు చెబుతున్నాను.బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన చివరి సందేశం ఇచ్చారు.పెనా రాజీనామాను ఆమోదించే బదులు, ఆయనపై దుష్ప్రవర్తన ఆరోపణలతో అభిశంసన చేపట్టాలని పార్లమెంట్ సభ్యులు నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మాజీ అధ్యక్షులకు సాధారణంగాలభించే జీవితకాల సెనేట్ సభ్యత్వం, దానికి సంబంధించిన చట్టపరమైన రక్షణ ఆయనకు దూరమయ్యాయి. ఈ రక్షణ తొలగిన వెంటనేఓటింగ్ అనంతరం ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్‌లో గతంలోఆర్థికవేత్తగా పనిచేసిన పెనాకు దేశంలోని పలువురు శక్తివంతమైన రాజకీయ నేతల మద్దతు ఉండేది. కొన్ని వారాల క్రితమే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలనకు కీలక మిత్రుడిగా వాషింగ్టన్‌లో ఆయనకు స్వాగతం లభించింది. అయితే బ్యాంకింగ్ సంక్షోభం పరిస్థితులను ఒక్కసారిగా మార్చేసింది. దీర్ఘకాలంగా అధికారంలో ఉన్న ఆయన పార్టీ కొలరాడో పార్టీ కూడా మద్దతు ఉపసంహరించుకుంది. పెనా రాజకీయ గురువు, మాజీ అధ్యక్షుడు, పార్టీనేత హురాసియో కార్టెస్ సైతం అభిశంసనకు మద్దతు తెలిపారు. ప్రజల, ప్రైవేటు సంస్థల సొమ్మును,ముఖ్యంగా పెన్షనర్ల పొదుపును దోచుకోవడాన్ని పార్టీ సమర్థించదని స్పష్టం చేశారు. లంచం ఆరోపణల నేపథ్యంలో2023లోఅమెరికా ట్రెజరీ విభాగం కార్టెస్‌పై ఆంక్షలు విధించింది. అయితే గతఏడాది ట్రంప్ పరిపాలన ఆ ఆంక్షలను ఎత్తివేసింది. యుయెనో బ్యాంకుతో సంబంధమున్న ఓ సంస్థలో గత ఏడాది వరకుపెనాకు వాటా ఉన్నట్లు సమాచారం. వీడ్కోలు సందేశంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయిఉంటే క్షమించాలని కోరారు. ప్రజల విశ్వాసాన్నిద్రోహం చేయాలనే ఉద్దేశం తనకు ఎప్పుడూ లేదని చెప్పారు. ఈ సంక్షోభ ప్రభావం అధ్యక్ష భవనానికే పరిమితం కాలేదు. లక్షలాది మంది ఖాతాదారులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కార్మికులు తమ పొదుపుసొమ్ము కోసం ఎదురు చూస్తున్నారు. బ్యాంకులో నిలిచిపోయిన డిపాజిట్లతో పాటుచెల్లించాల్సిన వేతనాలు కూడాఅందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలు దేశకరెన్సీపై కూడా ప్రభావం చూపాయి.అమెరికాడాలర్‌తో పోలిస్తే పరాగ్వే కరెన్సీ గ్వారానీ విలువ దాదాపు 4శాతం పడిపోయింది. దీంతో ఆ వారంలో మొత్తం పతనం దాదాపు 7 శాతానికి చేరినట్లు కేంద్ర బ్యాంకు గణాంకాలు స్పష్టంచేసాయి. పెనా పదవి నుంచి వైదొలగడంతో ఉపాధ్యక్షుడు పెడ్రో అలియానా ప్రస్తుతందేశ పాలనా బాధ్యతలు చేపట్టారు.మరోవైపు బ్యాంకుల్లో నిలిచిపోయిన తమ డబ్బును ఖాతాదారులు ఎప్పుడు తిరిగి పొందగలరనే దానిపై ఇంకా స్పష్టత లేదు. రాజకీయ అనిశ్చితితో పాటు ఆర్థిక సంక్షోభం కూడా కొనసాగుతుండటంతో పరాగ్వే ప్రజల్లో ఆందోళన నెలకొంది.



శాంతియాగో పెనా

అన్నదాతను వణికిస్తున్న ఎల్‌నినో

సిహెచ్.వి.వి.రఘుబాబు

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు, వరుస తుఫాన్లతో అతి భారీవర్షాలుతెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. ఖరీఫ్ పంటలు నాటినప్పటి నుండి ఎదిగేంతవరకూ తీవ్ర వర్షాభావ పరిస్థితు లతో పంటలు దెబ్బతినగా, ఇప్పుడు చేతి కందివస్తున్న తరు ణంలో వరుస తుఫాన్లతో మిగిలిన పంటలు నీటిపాలై రైతాం గాన్ని కోలుకోలేని దెబ్బతీశాయి. అర్నబ్ తుఫాన్ గత నెల 28న యానాం-కాకినాడ మధ్య తీరం దాటి కోస్తాంధ్రను వణికించింది. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, అను బంధ ఉద్యాన పంటలు, మత్స్య పరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 7,62,500 ఎక రాల్లో వ్యవసాయ పంటలు, 55 వేల ఎకరాలకు పైగా ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఫలితంగా 4.6 లక్షల మందికి పైగా ప్రభావిత రైతులు నష్టపోయారు. ఇందు లో వరి 5,23,650 ఎకరాలు దెబ్బతింది. ముఖ్యంగా పశ్చిమ గోదావరిలో 1,90,440 ఎకరాలు, కోనసీమలో 1,10,580 ఎకరాలు, కాకినాడ జిల్లాలో 1,05,555 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పూర్తిగానీట మునిగి నేల కొరిగింది. కోనసీమ,గోదావరి జిల్లాల్లో అరటి తోటలు, చెరకు,కొబ్బరి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈఅర్నబ్ తుఫాన్‌వల్ల జరిగిన ప్రాథమిక నష్టం రూ.4,526కోట్లుగా అంచనా వేశారు. ఇక అర్నబ్ గాయం మానకముందే వారం తిరక్కుండానే మురసు తుఫాన్ ఈనెల 3వ తేదీన ఒంగోలు వద్ద తీరం దాటి తీవ్ర బీభత్సం సృష్టించింది. దీనివల్ల ఎపిలో ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు 1,31,147.5 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా కృష్ణా, బాపట్ల,నంద్యాల, గుంటూరు జిల్లాలు అత్యంత దెబ్బతిన్నాయి. వరితో పాటు, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలు నీట మునిగాయి. మురాసు వల్ల ఆ



భూకవచానికి భారీ సౌరతుపానుతో బీటలు!

జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్ జర్నల్‌లో వెల్లడి

న్యూయార్క్, నవంబరు 7: భూమి చుట్టూ ఉన్న అత్యంత బలమైన సహజ రేడియేషన్ కవచాలలో ఒకటైన వాన్ అలెన్ బెల్ట్‌కు భారీ సౌర తుపాన్ల వల్ల బీటలు పడతాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ ఆవిష్కరణ గ్రహం చుట్టూ ఉన్న అంతరిక్షాన్ని శక్తిమంతమైన కణాల నుండి భూమి అయస్కాంత క్షేత్రం ఎలా కాపాడుతుందనే దానిపై ఇప్పటివరకు ఉన్న అవగాహనను పూర్తిగా మార్చివేసింది. భూమి చుట్టూ ఉన్న ఈ రక్షణ వలయం అనుకున్నంత పటిష్ఠంగా లేదని తాజా పరిశోధన స్పష్టం చేసింది. ఈ వివరాలు జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్‌అనే జర్నల్‌లో గతనెల 26న ప్రచురితమయ్యాయి. భూమి చుట్టూ రెండు డోనట్ ఆకారపు ప్రాంతాలలో వాన్ అలెన్ రేడియేషన్ బెల్టులు విస్తరించి ఉన్నాయి. భూమి అయస్కాంత క్షేత్రం ద్వారా బంధించబడిన ఎలక్ట్రికల్ చార్జ్ ఉన్న కణాలు ఇందులో ఉంటాయి. లోపలి బెల్ట్‌లో అధిక సంఖ్యలో శక్తిమంతమైన ప్రోటాన్లు ఉండగా, బయటి బెల్ట్‌లో సౌర కార్యకలాపాల ద్వారా ప్రభావితమయ్యే ఎలక్ట్రాన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ బెల్టులు భూమిని కొన్ని రకాల రేడియేషన్ల నుంచి కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. దశాబ్దానికి పైగా, ఈ లోపలి బెల్ట్ ఒక అభేద్యమైన కవచంలా పనిచేస్తుందని, కిల్లర్ ఎలక్ట్రాను అని పిలిచే అత్యంత శక్తివంతమైన కణాలను భూమికి దగ్గరగా రాకుండా అడ్డుకుంటుందని శాస్త్రవేత్తలు భావించారు. 2024 మే నెలలో సంభవించిన అత్యంత శక్తిమంతమైన సౌర తుపాను ఈ నమ్మకాన్ని తలకిందులు చేసింది. ఈ తుపాను సమయంలో, అత్యంత శక్తిమంతమైన ఎలక్ట్రాన్లు రక్షిత ప్రాంతంగా భావిస్తున్న లోపలి బెల్ట్‌లో ప్రవేశించినట్లు పరిశోధకులు గుర్తించారు. జపాన్‌కు చెందిన ఖిఅరసేఖి శాటిలైట్ ఈ కీలకమైన డేటాను రికార్డ్ చేసింది. ఈ శాటిలైట్ 2017 నుంచి భూమి రేడియేషన్ బెల్టులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. 2024 మేలో సంభవించిన సౌర తుపానును అత్యధిక కేటగిరీ అయిన బి5 జియోమాగ్నెటిక్ తుపానుగా వర్గీకరించారు. సూర్యుడి నుంచి వెలువడిన శక్తిమంతమైన సౌర మంటలు, కరోనల్ మాస్ ఎజెక్షన్‌ల ఫలితంగా భారీ మొత్తంలో చార్జ్డ్ పార్టికల్స్ భూమి వైపు దూసుకొచ్చాయి. ఈ తుపాను భూమి చుట్టూ ఉన్న ప్లాస్మాస్పియర్ అనే ప్రాంతంలో చల్లని ప్లాస్మా పరిమాణాన్ని గణనీయంగా తగ్గించింది. దీనివల్ల కోరస్ వేవ్స్‌గా పిలిచే విద్యుదయస్కాంత తరంగాలు ఏర్పడి, ఎలక్ట్రాన్‌లను అత్యధిక శక్తులకు వేగవంతం చేశాయి. తుపానుకు ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే, దాదాపు మూడు మెగాఎలక్ట్రాన్‌వోల్ట్‌ల శక్తి ఉన్న ఎలక్ట్రాన్‌ల సంఖ్య 5,000 రెట్లు పెరిగినట్లు పరిశోధకులు గుర్తించారు. కాంతి వేగానికి దగ్గరగా ప్రయాణించే ఈ కిల్లర్ ఎలక్ట్రాన్లు శాటిలైట్ల రక్షణ కవచాలను సైతం ఛేదించుకుని లోపలికి చొచ్చుకుపోగలవు. ఇవి శాటిలైట్లలోని సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలను దెబ్బతీయగలవు, వాటి జీవితకాలాన్ని తగ్గించగలవు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములకు రేడియేషన్ ముప్పును పెంచుతాయి.

జపాన్‌కు చెందిన నగోయా విశ్వవిద్యాలయ స్పేస్ ఫిజిసిస్ట్ యోషిజుమి మియోషి నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన చేసింది. ఈ ఆవిష్కరణ అంతరిక్ష వాతావరణ అంచనాలను మెరుగుపరచడానికి, శాటిలైట్లు, వ్యోమనౌకలు, వ్యోమగాముల భద్రతకు సంబంధించిన ప్రమాదాలను అంచనా వేయడానికి ఎంతగానో సహాయపడుతుందని వారు తెలిపారు.



పరాగ్వే అధ్యక్షుడి పదవీచ్యుతి.. వెనువెంటనే గృహానిర్బంధం

అసిన్సియాన్(పరాగ్వే), నవంబరు 7: దక్షిణ అమెరికా దేశమైన పరాగ్వేలో భారీ రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. దేశంలో తలెత్తిన తీవ్ర బ్యాంకింగ్ సంక్షోభం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. ఈ పరిణామాల నేపథ్యంలో అధ్యక్షుడు శాంటియాగో పెనా తన పదవిని కోల్పోయారు. పార్లమెంట్‌లో అభిశంసన ప్రక్రియ ద్వారా ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. అంతేకాకుండా ఆయనను గృహ నిర్బంధంలో ఉంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మరోవైపు ఉపాధ్యక్షుడు పెడ్రో అలియానా కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. పరాగ్వేలో చోటుచేసుకున్న రాజకీయ సంక్షోభం చివరకు అధ్యక్షుడి పదవీచ్యుతికి దారితీసింది. దేశ పార్లమెంట్ ఎగువ సభ అయిన సెనేట్‌లో శాంటియాగో పెనాపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. బ్యాంకింగ్ సంక్షోభానికి సంబంధించి తీవ్ర నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. మీడియా కథనాల ప్రకారం, శుక్రవారం జరిగిన సెనేట్ ఓటింగ్‌లో పెనాను పదవి నుంచి తొలగించేందుకు హాజరైన 44 మంది సభ్యులు మద్దతు తెలిపారు. ఒక సభ్యుడు గైర్హాజరయ్యారు.

దీంతో అభిశంసన ప్రక్రియ పూర్తయి పెనా అధ్యక్ష పదవిని కోల్పోయారు. అంతకుముందు గురువారం ఆయన రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించినప్పటికీ, ఎంపీలు ఆ ప్రతిపాదనను అంగీకరించకుండా అభిశంసన ప్రక్రియను కొనసాగించాలని నిర్ణయించారు. శాంటియాగో పెనా పదవి నుంచి తొలగించిన తర్వాత ఉపాధ్యక్షుడు పెడ్రో అలియానా కొత్త అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆగస్టు 2028 వరకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ ఆకస్మిక రాజకీయ మార్పుతో పరాగ్వేలో కొత్త ప్రభుత్వం ఏర్పడగా, దేశ భవిష్యత్తుపై అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.



నాకు ఆ దేవుడు, నా అభిమానులే అండ!

సినీనటుడు ధనుష్

చెన్నై, నవంబరు 7: ప్రముఖ నటుడు ధనుష్ తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగా నాలకు ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన వెనుక ఏ రాజకీయ పార్టీ లేదని, దేవుడు, తన అభి మానులు, ప్రజలు మాత్రమే తనకు అండగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. చెన్నైలో జరిగిన తన తాజా చిత్రం ఓమ్ ఆడియో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొంతకాలంగా ధనుష్ రాజకీయాల్లోకి రాబోతున్నారని, ముఖ్యంగా బిజెపి ఆయనకు మద్దతు ఇస్తోందని ప్రచారం జరుగుతోంది. తన అభిమాన సంఘాలను సంక్షేమ సంస్థలుగా మార్చడం, భారీగా సభ్యులను చేర్పించడం వంటి పరిణామాలతో ఈ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో తొలిసారిగా మౌనం వీడిన ధనుష్, ఈ పుకార్లకు చెక్ పెట్టారు. ఆయన మాట్లా డుతూ నా గురించి ఎన్నో పుకార్లు ప్రచారంలో ఉన్నాయి. నా వెనుక కొందరు వ్యక్తులు ఉన్నా రని, మరికొందరు నాకు అండగా నిలుస్తు న్నారని రకరకాలుగా చెబుతున్నారు. కానీ, వాస్తవం అది కాదు. దేవుడు నన్ను నడిపిస్తు న్నాడు, నా అభిమానులు నా వెన్నంటి ఉన్నారు, ప్రజలు నా పక్షాన నిలుస్తున్నారు. ఇంతకు మించి నా వెనుక ఎవరూ లేరని స్పష్టం చేశారు. దీంతో తనను ఏ రాజకీయ పార్టీ లేదా వ్యక్తి నడిపించడం లేదని ఆయన పరోక్షంగా తెలియజేశారు. ఓమ్ చిత్రంలో ధనుష్‌తో పాటు మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానుంది. ఇదిలా ఉండగా ఓమ్ ఆడియో వేడుక జరిగిన ప్రాంగణంలో తీవ్ర గందరగోళం నెల కొంది. సామర్థ్యానికి మించి జనం రావడంతో సరైన పాసులు ఉన్న వేలాది మంది అభి మానులు కూడా లోపలికి ప్రవేశించ లేక పోయారు. ఘటనపై బాధ్యత తనదేనని అంగీ కరిస్తూ, అభిమానులకు క్షమాపణలు చెప్పారు.

ఇ20ని 420గా మార్చేసారు!

రాహుల్‌గాంధీ ధ్వజం

న్యూఢిల్లీ,నవంబరు 7: దేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్‌లో ప్రభుత్వం నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి ఇథనాల్ కలుపుతూ ప్రజలను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ల్యాబొరేటరీ పరీక్షల ఫలితాలను ఉటంకిస్తూ ఆయన శనివారం ఈ వ్యాఖ్యలు చేశారు. "ఈ20 కాస్తా 420గా మారింది - ప్రజల కార్ల నుంచి పెట్రోల్ దొంగిలిస్తున్నారంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శించారు. చమురు సంస్థల టెస్టింగ్ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఆయన ప్రశ్నించారు. కర్ణాటక ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి రిజ్వాన్ అర్షద్ విడుదల చేసిన వివరాల ప్రకారం, రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ శాంపిల్స్‌ను ప్రభుత్వ గుర్తింపు పొందిన ల్యాబ్‌లో పరీక్షించగా, 11 శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 20కి మించి ఉన్నట్లు తేలింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ శాంపిల్‌లో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) శాంపిల్‌లో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, నయారా ఎనర్జీ, షెల్ వంటి సంస్థల నుంచి సేకరించిన ఇతర శాంపిల్స్‌లో ఇథనాల్ శాతం 25.5 నుంచి 26.5 మధ్య ఉన్నట్లు తేలింది. బెంగళూరు, కోలార్, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, రామనగర, మంగళూరు, తుమకూరు జిల్లాల్లో ఈ శాంపిల్స్‌ను సేకరించారు. అధిక మోతాదులో ఇథనాల్ కలపడం వల్ల వాహనదారుల మైలేజీ తగ్గడమే కాకుండా ఇంజిన్‌లు దెబ్బతినే ప్రమాదం ఉందని మంత్రి రిజ్వాన్ అర్షద్ ఆందోళన వ్యక్తం చేశారు. మొదట ఈ శాంపిల్స్‌ను ఆయిల్ కంపెనీల ల్యాబ్‌లకు పంపగా, వారు ఇథనాల్ శాతం వివరాలు వెల్లడించలేదని, అందుకే స్వతంత్ర ల్యాబ్‌లో పరీక్షలు చేయించాల్సి వచ్చిందని ఆయన వివరించారు.కర్ణాటక ప్రభుత్వం, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సహా అన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలు తీవ్రంగా ఖండించాయి. శాంపిల్స్ సేకరణ, పరీక్షా విధానాలు నిర్దేశిత చట్టబద్ధమైన మార్గదర్శకాల ప్రకారం జరగలేదని ఆక్షేపించాయి. తాము



దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 893 శాంపిల్స్‌తో జాయింట్ క్వాలిటీ మానిటరింగ్ నిర్వహించామని, అందులో కర్ణాటకకు చెందిన 56 శాంపిల్స్ కూడా ఉన్నాయని తెలిపాయి. ఈ పరీక్షల్లో ఇథనాల్ శాతం 19 నుంచి 21 శాతం మధ్యలోనే ఉందని, కర్ణాటక శాంపిల్స్‌లో సగటున 19.3 శాతంగానే నమోదైందని స్పష్టం చేశాయి.

ఈ తాజా వివాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం, దాని ప్రభావంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది.

వాహనాల పనితీరు, వినియోగదారులపై పడుతున్న భారంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇరాన్ అణుసమాచారం అందిస్తే రూ.166 కోట్లు రివార్డు

భారీ ఆఫర్‌ను ప్రకటించిన అమెరికా

వాషింగ్టన్, నవంబరు 7: ఇరాన్ అణు కార్యక్రమంపై కీలక సమాచారం అందించిన వారికి 20 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 166 కోట్లు) వరకు భారీ రివార్డును అమెరికా ప్రకటించింది. యూఎస్ సెంట్రల్ కమాండ్ ఈ సంచలన ప్రకటన విడుదల చేసింది. సమాచారం అందించిన వారికి అవసరమైతే పునరావాసం కూడా కల్పిస్తామని స్పష్టం చేసింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన రివార్డ్స్ ఫర్ జస్టిస్ కార్యక్రమం కింద ఈ ఆఫర్‌ను ప్రకటించారు. ఇరాన్ అణు కేంద్రాలు, వాటిలో ఉపయోగించే పరికరాలు, ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న శాస్త్రవేత్తలు, ఇతర సిబ్బంది వివరాలు అందించాలని కోరారు. సిగ్నల్ లేదా టోర్ ఆధారిత చానెల్ ద్వారా ఈ సమాచారాన్ని రహస్యంగా పంపవచ్చని సూచించారు. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తోందని, దీనివల్ల సెంట్రిఫ్యూజ్‌ల వంటి కీలక పరికరాల ఉత్పత్తి, నిల్వలపై పర్యవేక్షణ లేకుండా పోయిందని అమెరికా విదేశాంగ శాఖ ఆరోపించింది. మరోవైపు, ఈ ప్రకటనకు ముందు ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మనం ఇరాన్‌పై దాడి చేయకపోయి ఉంటే, ఈ రోజు ఇజ్రాయెల్ ఉండేది కాదు. వారికి అణ్వాయుధాలు చిక్కి ఉంటే తప్పకుండా వాడేవారని ఆయన అన్నారు. గత ఎనిమిది నెలల ఘర్షణతో ఇరాన్ ఆర్థికంగా, సైనికంగా తీవ్రంగా దెబ్బతిన్నదని, ఇప్పుడు ఒప్పందం కోసం ఆరాట పడుతోందని ట్రంప్ పేర్కొన్నారు. మధ్య ఇరాన్‌లోని పికాక్స్ మౌంటెన్ వంటి ఒకటి రెండు ప్రాం తాలపై ఇంకా దృష్టి సారించాల్సి ఉందని ఆయన తెలిపారు. ట్రంప్ ఆరోపణలను ఇరాన్ అధికారులు ఖండించారు. పికాక్స్ మోంటెన్‌కు అణు కార్యకలాపాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

శ్వేతసౌధం ఓవల్ ఆఫీసులో దీపావళి వేడుకలు

భారతీయులతో కలిసి పాల్గొన్న ట్రంప్

వాషింగ్టన్, నవంబరు 7: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోని తన అధికారిక కార్యాలయం ఓవల్ ఆఫీస్‌లో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ భారతీయఅమెరికన్ పారిశ్రామికవేత్తలు, సీఈఓలు, ఆయన ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ స్వయంగా దీపం వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకకు అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ జయ్ భట్టాచార్య వంటి ప్రముఖులు హాజరయ్యారు. వీరితో పాటు మైక్రాన్ టెక్నాలజీ సీఈఓ సంజయ్ మెహ్రోత్రా, ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, ప్రముఖ చెఫ్ వికాస్ ఖన్నా, సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ కమిషనర్ అర్జున్ మోడీ కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, జీఓక్యూఐఐ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు విశాల్ గోండల్, అధ్యక్షుడు ట్రంప్‌కు హనుమాన్ చాలీసా పుస్తకాన్ని బహూకరించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ ద్వారా పంచుకున్నారు. "ధైర్యం, భక్తి, శక్తి కోసం కోట్లాది మంది పఠించే తులసీదాస్ రచించిన హనుమాన్ చాలీసాను అధ్యక్షుడికి బహుమతిగా ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. దీపాలు వెలిగించినప్పుడు, భారత్‌అమెరికా మధ్య స్నేహం వర్ధిల్లాలని, చీకటిపై వెలుగు విజయం సాధించాలని తాను ప్రార్థించినట్లు గోండల్ తెలిపారు. శాంతి, శ్రేయస్సు, ఆరోగ్యం ప్రపంచమంతటా వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ధల్లా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సీఈఓ రూబీ ధల్లా, న్యాక్ సిస్టమ్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ శర్మ, కేశవం డీసీ ప్రెసిడెంట్ విశ్వజిత్ మల్లంపాటి వంటి పలువురు వ్యాపారవేత్తలు కూడా పాల్గొన్నారు.



కేన్సర్ వ్యాధి భారతీయ పురుషులు, మహిళల్లో ఎక్కువే!

న్యూయార్క్, నవంబరు 7: క్యాన్సర్ అంటే ఒక్క వ్యాధి కాదు శరీరంలోని వేర్వేరు అవయవాలను ప్రభావితం చేసే అనేక రకాల వ్యాధుల సమూహం. వయసు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పొగాకు వినియోగం, పర్యావరణ పరిస్థితులు ఇలా ఎన్నో అంశాలు క్యాన్సర్ ముప్పును ప్రభావితం చేస్తాయి. అయితే భారత్‌లో మహిళలు, పురుషుల్లో ఎక్కువగా కనిపిస్తున్న క్యాన్సర్ రకాలు వేర్వేరుగా ఉండటం గమనార్హం. ముందస్తు గుర్తింపు, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ద్వారా ప్రాణాపాయాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ క్యాన్సర్ పరిశోధనా సంస్థకు చెందిన గ్లోబోకాన్ 2022 నివేదిక ప్రకారం భారత్‌లో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అత్యధికంగా నమోదవుతోంది. ఆ ఏడాది సుమారు 1,92,020 కొత్త కేసులు వెలుగుచూశాయి. తర్వాతి స్థానాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (1,27,526), అండాశయ క్యాన్సర్ (47,333) ఉన్నాయి. రొమ్ములో గడ్డలు, ఆకృతిలో మార్పులు, చనుమొనల నుంచి అసాధారణ స్రావం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ విషయంలో హెచ్‌పీవీ టీకా, క్రమం తప్పని పరీక్షలు కీలకమని నిపుణులు చెబుతున్నారు. పురుషుల్లో పెదవులు, నోటి క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తోంది. గ్లోబోకాన్ గణాంకాల ప్రకారం 2022లో ఈ రకానికి సంబంధించి 1,07,812 కొత్త కేసులు నమోదయ్యాయి. తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్ (58,970), అన్నవాహిక క్యాన్సర్ (45,608) ఉన్నాయి. గుట్కా, ఖైనీ, పొగాకు నమలడం నోటి క్యాన్సర్ ముప్పును పెంచుతాయి. ధూమపానం ఊపిరితిత్తుల, అన్నవాహిక క్యాన్సర్లకు ప్రధాన ప్రమాద కారకంగా ఉంది. నోటిలో పుండ్లు తగ్గకపోవడం, తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు కనిపించడం, మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. 40 ఏ క్యాన్సర్ ఏ వయసులోనైనా రావచ్చు. అయితే 40 ఏళ్ల దాటిన వారిలో ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

సంక్షిప్త వార్తలు

వైట్‌హౌస్ చీఫ్‌ఆఫ్ స్టాఫ్‌గా స్టీఫెన్ మిల్లర్

వాషింగ్టన్, నవంబరు 7: అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో కీలక మార్పు చోటుచేసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన నూతన చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా స్టీఫెన్ మిల్లర్‌ను నియమించారు. తన వలస విధానాల రూపశిల్పిగా, అత్యంత విశ్వసనీయ సలహాదారుల్లో ఒకరిగా పేరుగాంచిన మిల్లర్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుత చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ వైల్స్‌ను అధ్యక్షుడి పొలిటికల్ ఆపరేషన్ విభాగానికి బదిలీ చేశారు. ఈ నియామకంఈనెల 9, సోమవారం నుంచి అమల్లోకి వస్తుందని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించారు.

యెమెన్ మార్కెట్‌పై భీకరదాడి.. 20 మంది మృతి

సనా, నవంబరు 7: అంతర్యుద్ధంతో అట్టుడుకుతున్న యెమెన్‌లో మరో పెను విషాదం చోటుచేసుకుంది. శుక్రవారం రద్దీగా ఉండే ఒక మార్కెట్‌పై జరిగిన భీకర దాడిలో 20 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దేశ నైరుతి ప్రాంతంలోని తైజ్ ప్రావిన్స్‌లో ఈ దుర్ఘటన జరిగింది. అయితే, ఈ దాడికి బాధ్యులెవరనే విషయంలో హౌతీ తిరుగుబాటుదారులు, యెమెన్ ప్రభుత్వ వర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. తైజ్‌లోని హల్ అదారా మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని సౌదీ అరేబియా నేతృత్వంలోని సంకీర్ణ దళాలు మూడుసార్లు వైమానిక దాడులకు పాల్పడ్డాయని హౌతీ వర్గాలు ఆరోపించాయి.



బిష్ణోయ్ గ్యాంగ్ అనుచరుడు హారీబాక్సర్ అమెరికాలో అరెస్టు

కాలిఫోర్నియా, నవంబరు 7: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన కీలక అనుచరుడు హ్యారీ బాక్సర్‌ను అమెరికాలో అదుపులోకి తీసుకున్నారు. పలు హత్యలు, బెదిరింపులు, బలవంతపు వసూళ్ల కేసుల్లో పోలీసులకు కావాల్సిన హ్యారీ బాక్సర్ అలియాస్ హరిరామ్‌ను అమెరికాలోని కాలిఫోర్నియాలో అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ నుంచి అందిన కీలక సమాచారంతో ఈ చర్య చేపట్టినట్లు తెలిపారు. హ్యారీ బాక్సర్ గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాడు. అమెరికాలో ఉంటూ గ్యాంగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు సమాచారం.



ఇరాన్‌తో జరిగింది యుద్ధమేకాదు: ట్రంప్

వాషింగ్టన్, నవంబరు 7: ఇరాన్‌తో నెలకొన్న ఘర్షణను యుద్ధంగా పరిగణించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వాషింగ్టన్ గణనీయమైన పురోగతి సాధించిందని, ఘర్షణకు ముందు కంటే ఇప్పుడే తాము ఎక్కువ చమురును పొందుతున్నామని పేర్కొన్నారు. "గత ఐదు నెలలుగా ఈ ఘర్షణలో ఎవరూ గాయపడలేదు, చనిపోలేదు. అలాంటప్పుడు దీన్ని యుద్ధం అని ఎలా అంటారు ఇది యుద్ధం కాదని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల భవిష్యత్ కార్యాచరణపై అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అణుదాడుల భయంతో ప్రజలకు అయోడిన్ మాత్రల పంపిణీ

టెహ్రాన్, నవంబరు 7: అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం కీలక ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. తమ అణు కేంద్రాలపై అమెరికా సైనిక దాడి చేయవచ్చనే ఆందోళనల మధ్య, ఆయా కేంద్రాల సమీపంలో నివసించే ప్రజలకు అయోడిన్ మాత్రలను పంపిణీ చేస్తోంది. అణు ప్రమాదం జరిగినప్పుడు వెలువడే రేడియోధార్మిక అయోడిన్ నుంచి థైరాయిడ్ గ్రంథిని కాపాడుకోవడానికి ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల తీవ్రతను తెలియజేస్తోంది.

భారత ప్రభుత్వ అనుమతి ఉంటే మాన్‌కు వీసా ఇస్తాం

పాక్ విదేశాంగప్రతినిధి సజ్జర్‌హైదర్‌ఖాన్

ఇస్లామాబాద్, నవంబరు 7: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు వీసా జారీ చేసే అంశాన్ని పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రకటించింది. లాహోర్‌లో ఈ నెల జరగనున్న ప్రపంచ పంజాబీ సదస్సులో పాల్గొనాలని తనకు ఆహ్వానం అందినట్లు మాన్ ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో పాక్ ఈ ప్రకటన చేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి సజ్జద్ హైదర్ ఖాన్ మీడియా సమావేశంలో ఈ విషయం తెలిపారు. భగవంత్ మాన్ పాకిస్థాన్‌ను సందర్శించాలని కోరుకుంటే, ఆయనకు వీసా జారీ చేసే విషయాన్ని మేం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అయితే, సరిహద్దు దాటి వచ్చేందుకు భారత ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ నేత అయిన మాన్‌కు అనుమతి ఇస్తుందా లేదా అనేది వేరే విషయమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 27న లాహోర్‌లో జరగనున్న సదస్సుకు తనకు ఆహ్వానం అందిందని, అయితే పాకిస్థాన్ వెళ్లేందుకు అనుమతి లభిస్తుందో లేదోనని అక్టోబర్ 23న మాన్ సందేహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య నిలిచిపోయిన కర్తార్‌పూర్ కారిడార్ అంశం మరోసారి చర్చకు వచ్చింది.

పుట్టినరోజునాడే నన్ను చంపేందుకు బిజెపి కుట్ర!

మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ సంచలన ఆరోపణలు



కోల్‌కత్తా, నవంబరు 7: తన నివాసంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తలు దాడి చేశారని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ అభిషేక్ బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. కోల్‌కతా లోని కాళీఘాట్‌లో ఉన్న తన ఇంటిపై శనివారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగిందని తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ఈ దాడికి పాల్పడ్డారని, తనను హత్య చేసేందుకే ఈ ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు. శనివారం తెల్లవారు జామున 2 గంటల సమయం



శనివారం చంచల్‌గూడ కేంద్రకారాగారంలో టాస్ సమాచార బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా, జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్ర తదితరులు

ఖైదీల కోసం ఓపెన్ స్కూల్ ప్రారంభించిన తెలంగాణ జైళ్లశాఖ

హైదరబాద్(సైదాబాద్),నవంబరు 7 ప్రభాతవార్త: రాష్ట్రంలోని జైళ్లలో ఉన్న ఖైదీలకు విద్యావకాశాలు కల్పించడం కోసం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి(టాస్) సహకారంతో తెలంగాణ జైళ్ల శాఖ ఓపెన్ స్కూలింగ్ కార్యక్ర మాన్ని ప్రారంభించింది. చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శనివారం నిర్వ హించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి డాక్టర్ యోగితా రాణా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ విద్య అనేది కేవలం జ్ఞానాన్ని, విద్యార్హతలను మాత్రమే గాకుండా ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని అందిస్తుందన్నారు. ఖైదీలకు విద్యను మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో జైళ్లలో ప్రత్యేకంగా టాస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రోత్సాహకంగా కోర్సు ఫీజులో రూ.1250 రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఖైదీల పిల్లల చదువుకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత వివరాలతో జైళ్ల శాఖ డిజి ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరికి వినతిపత్రం అందించాలని సూచించారు. జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్ర మాట్లాడుతూ జైళ్లను సంస్కరణ, పునరావాసం, విద్య, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఓపెన్ స్కూల్ సొసైటి డైరెక్టర్ కె.లింగయ్య మాట్లాడుతూ తరగతులను కేవలం శని, ఆదివారాల్లోనే కాకుండా జైళ్ల శాఖ అవసరాలు, సౌకర్యాన్ని బట్టి ఇతర రోజుల్లో కూడా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజి ఎన్.మురళిబాబు, డిఐజిలు డాక్టర్ డి.శ్రీనివాస్, ఎం.సంపత్, చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ ఎన్.శివకుమార్ గౌడ్, సంగారెడ్డి జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్, చర్ల పల్లి జైలు సూపరింటెండెంట్ జి.ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులతో మహిళాకమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

అక్రమ అండాల ఆసుపత్రులపై ఏవీ చర్యలు?

మహిళా కమిషన్ ఆగ్రహం

హైదరాబాద్(బేగంపేట), నవంబరు 7,ప్రభాతవార్త: పేద మహిళలు,యువతుల నుంచి అక్రమంగా అండాలు సేకరిస్తున్న ఆసుపత్రులు,ల్యాబ్‌లపై చర్యలు తీసుకోకపోవడంపై మహిళా కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కొందరు ఏజెంట్లపై కేసులు నమోదు చేసి ప్రధాన సూత్రదారులుగా ఆరోపణలున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై కేసులు నమోదు చేయకుండా జాప్యం చేస్తుండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ మేరకు శనివారం తెలంగాణా రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద ఒక ప్రకటన విడుదల చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రులు,సెంటర్లపై సమగ్ర విచారణ చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మహిళా కమిషన్ ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. మహిళల శారీరక స్వేచ్ఛ,గౌరవం,ఆరోగ్యానికి సంబంధించి అక్రమంగా వ్యవహరించిన వారు ఏస్థాయిలో ఉన్న వారైనా వారిపై కేసులు నమోదు చేయకుండా జాప్యం చేస్తే తీవ్ర పరిణామాలుంటాయని మహిళా కమిషన్ హెచ్చరించింది.

నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్,నవంబరు 7,ప్రభాతవార్త: నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు జరుగుతుందనీ టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ కార్పొరేషన్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ చైర్మన్ లతో పాటు, డైరెక్టర్‌ల పదవులు కూడా భర్తీ ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం హద్దులు దాటకుండా ఉపయోగించుకోవాలని ఎవరైనా గీత దాటితే వారిపై నివేదిక అందిస్తుంటానని ఆయన తెలిపారు. పార్టీలో ఏం జరుగుతుంది అనేది అధిష్టానం కి నివేదిక ఇచ్చా నని ఆయన తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఇక్కడి పార్టీ వ్యవహారాలలో జరిగిన అంశాలపై ఎంతటివారినైనా వివరణ కోరే అవకాశం ఉంటుందని ఇది పార్టీ సంస్థాగత బలోపేతం కోసం జరిగే ఒక చర్య అంతేకాని ఎవరిని తక్కువ ఎక్కువ చేయడం కాదని ఆయన అభివర్ణించారు. గవర్నర్ కోటా ఎంఎల్‌సి అభ్యర్థుల ఎంపిక పై



ఇంకా చర్చ జరగలేదని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తన సంస్థాగత నిర్మాణాన్ని క్షుణంగా పరిశీలిస్తోందని ఎక్కడ పొరపాటు జరిగినా వెంటనే వారి దృష్టికి వెళ్ళుతున్నాయనీ అన్నారు. రెండు ఎమ్మెల్సీ సీట్ల లో గెలుపు కోసం మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు నాయకులు సమన్వయంతో పనిచేస్తున్నారనీ తెలిపారు. దీపావళి పర్వ దినాన్ని పురస్కరించుకుని మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



శనివారం ధర్నాచౌక్‌లో జరిగిన ఎఫ్ఎంజిల నిరసన దీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

ఎఫ్ఎంజిల సమస్యల పరిష్కారానికై కృషి: ఎమ్మెల్సీ కోదండరాం

హైదరాబాద్ (ధర్నాచౌక్) నవంబరన7, ప్రభాత వార్త: ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ (ఎఫ్ఎంజీ) ఇంటర్న్‌ల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. గత 31 రోజులుగా చేపడుతున్న శాంతియుత నిరసనలలో భాగంగా శనివారం ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లు ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో దీక్ష చేపట్టారు. ఈ దీక్షా కార్యక్రమానికి హాజరై, సంఘీభావం తెలిపిన అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఎఫ్ఎంజీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆరోగ్యశాఖ మంత్రితో స్వయంగా మాట్లాడి, సమస్యలు పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న 70మంది ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లను పోలీసులు అరెస్ట్ చేసి, వారిపై భౌతిక దాడులకు పాల్పడటం బాధాకర మన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఐఎంజీ ఇంటర్న్‌లతో సమానంగా ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లకు కూడా సమాన స్టైఫండ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ఎంజీ ఇంటర్న్‌ల న్యాయపోరాటానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఎఫ్ఎంజీ ఇం టర్న్‌లు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి తక్షణమే స్పందించాలని, ఎఫ్ఎంజీ ఇంటర్న్‌ల సమస్యల పరిష్కారానిక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గత 31 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ రాకపోవటం విచారకరమని, ప్రభుత్వనిర్లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా రోగులకు అందించే వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సి ల్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న 70మంది ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లను పోలీసులు అరెస్ట్ చేసి, వారిపై భౌతిక దాడులకు పాల్పడటం బాధాకర మన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఐఎంజీ ఇంటర్న్‌లతో సమానంగా ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లకు కూడా సమాన స్టైఫండ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

దీపావళి ఎమర్జెన్సీ..112కు డయల్

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: దీపావళి పండగను అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రమాదాలకు దూరంగా వుండాలని కమాండ్ కంట్రోల్ డైరక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినా, ఎవరికైనా అత్యవసర పరిస్థితులు తలెత్తి నా వెంటనే 112కు డయల్ చేయాలని శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వరి ధాన్యం నిల్వకు ఆధునిక సైలోలు

తేమ పరీక్ష, శుభ్రపరచడం, ఆరబెట్టడం, నిల్వకు ఒకే ప్రాంగణంలో సదుపాయాలు

సచివాలయంలో ప్రతిపాదనలను సమీక్షించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త: వరి ధాన్యాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుతూ ఎక్కువ కాలం భద్రపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆధునిక సైలోల వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తోంది. శనివారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సైలోల నిర్మాణం, నిర్వహణ, నిధుల సమీకరణపై సమీక్షించారు.పంటకోత తర్వాత నిల్వ నష్టాలను తగ్గించడం, మార్కెట్‌లో ధర అనుకూలించే వరకు రైతులు ధాన్యాన్ని భద్రపరచుకునే వీలు కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ధాన్యం సైలోలోకి ఎలా చేరుతుంది?ధాన్యాన్ని పెద్ద మొత్తంలో నేరుగా నిల్వ చేయగల భారీ ఉక్కు గిడ్డంగులే సైలోలు. ప్రతిపాదిత సైలో కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసేందుకు తూకం వంతెనలు, తేమ, నాణ్యతను పరీక్షించేందుకు ప్రయోగశాల ఏర్పాటు చేయ నున్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యంలో మట్టి, చెత్త వంటి మలినాలను శుభ్ర



శనివారం సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

పరిచే యంత్రాలతో తొలగిస్తారు. తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని డ్రయర్లతో ఆరబెట్టి, సురక్షిత నిల్వకు అనువైన స్థాయికి తేమను తగ్గిస్తారు. ఆరబెట్టిన ధాన్యాన్ని యాంత్రిక పరికరాల సాయంతో నేరుగా ఉక్కు సైలోల్లోకి తరలించి నిల్వ చేస్తారు. ఈ పద్ధతిలో గోనె సంచుల వినియోగం తగ్గుతుంది. నిల్వ సమయంలో ధాన్యం నాణ్యతను పరీక్షించేందుకు, పురుగుల బెడదను నియంత్రించేందుకు అవసరమైన ఏర్పాట్లనూ ప్రతిపాదించారు.సైలోల ఏర్పాటుకు రెండు నమూనాలు మొదటి నమూనాలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గుర్తింపు పొందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి నేరుగా సైలోలను ఏర్పాటు చేయనుంది. రెండో నమూనాలో తొలిదశలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించనున్న సుమారు 20ప్రదేశాల్లో ప్రైవేటు పారిశ్రామికవేత్తలు సైలోలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తారు. పెట్టుబడులు ఆర్థికంగా ఆచరణీయమయ్యేందుకు పౌర సరఫరాల సంస్థ నిర్దేశిత కాలానికి అద్దె చెల్లింపుల హామీ ఇచ్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు.సైలోల నిర్మాణ, నిర్వహణ వ్యయాలు, నిధుల సమీకరణ, అద్దె చెల్లింపు బాధ్యతలను అంచనా వేయాలని మంత్రి అధికారులను కోరారు. తక్కువ వడ్డీకి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. సైలో కేంద్రాల్లో శాస్త్రీయంగా ఆరబెట్టి నిల్వ చేసే వీలు కలిగితే రైతులు ధర అనుకూలించినప్పుడు ధాన్యాన్ని అమ్ముకోగలుగుతారని చెప్పారు.ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ రాష్ట్రంలో ప్రధాన పంట అయిన వరికి మెరుగైన నిల్వ సదుపాయాలు కల్పించడం వ్యవసాయ రంగ వృద్ధికి, రాష్ట్ర జీడీపీ పెరుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న తెలంగాణ లక్ష్యానికీ ఇది తోడ్పడుతుందన్నారు. సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర, అదనపు డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలసాకారమే ప్రభుత్వ లక్ష్యం

పేదల ఇళ్లలో దీపావళి వెలుగులు నింపేందుకు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'

లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి పండుగ సంబురాల్లో పాల్గొననున్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదని.. ప్రతి పేద కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భరోసా కల్పించే చిరునామా అని మంత్రి పేర్కొన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రూపొందించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యాచరణలో పెట్టి, అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంపై శనివారం సచివాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసిందని వివరించారు. విడతలవారీగా ఆర్థిక సహాయం అందిస్తూ పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు కేవలం నివాసాన్ని కల్పించడమే కాకుండా వారి కుటుంబాల్లో ఆనందం, ఆత్మవిశ్వాసం, భవిష్యత్తుపై భరోసా నింపడమే ప్రభుత్వ అసలైన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అందులో భాగంగానే మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, వారి కుటుంబాలతో కలిసి పండుగ సంతోషాలను పంచుకోవాలన్నదే ఈ



కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మమేకమై పండుగ సంబరాలను పంచుకోనున్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే దీపావళి స్ఫూర్తి

లోక్‌భవన్ పరివారంతో గవర్నర్ దంపతుల దీపావళి సంబురాలు, ఉద్యోగులకు మిఠాయిలు, కానుకలు పంపిణీ చేసిన గవర్నర్ శివ ప్రతాప్‌శుక్లా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు7: దీపావళి అంటే కేవలం మన ఇళ్లలో దీపాలు వెలిగించుకోవడం మాత్రమే కాదని, ఇతరుల జీవితాల్లోనూ ఆనంద జ్యోతులు నింపడమే పండుగ అసలైన స్ఫూర్తి అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మన సంతోషాలను ఇతరులతో పంచుకుంటూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచినప్పుడే పండుగకు నిజమైన సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రేమానురాగాలు, సేవాభావం, పరస్పర సహకారం, సానుకూల ఆలోచనలు, స్వదేశీ సంకల్పంతో దీపావళిని జరుపుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.శనివారం సాయంత్రం లోక్‌భవన్‌లో ఘనంగా నిర్వహించిన ముందస్తు దీపావళి వేడుకల్లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, వారి సతీమణి జానకి శుక్లా లోక్‌భవన్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.అధర్మంపై ధర్మం సాధించిన విజయాలకు గుర్తుగా గవర్నర్ అధికారులతో కలిసి క్రాకర్‌లు కాల్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పండుగ కానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు సైతం గవర్నర్ దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఉద్యోగులు, సిబ్బందికి దీపావళి పండుగ సందేశాన్ని ఇచ్చారు.దీపావళి చీకటిపై వెలుగు,



శనివాం లోక్‌భవన్‌లో దీపావళి వేడుకలు జరుపుకుంటున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా దంపతులు

అజ్ఞానంపై జ్ఞాన, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని గవర్నర్ పేర్కొన్నారు. శుభం కరోతి కల్యాణం ఆరోగ్యం ధనసంపద అనే ప్రార్థనను ప్రస్తావిస్తూ, దీపజ్యోతి శుభం, ఆరోగ్యం, ఐశ్వర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించే పవిత్ర పర్వదినం దీపావళి అని వివరించారు. శత్రువుల నాశనం కోరుకోవడం కంటే ద్వేషభావాలు, ప్రతికూల ఆలోచనలు తొలగిపోవాలని ప్రార్థించడమే దీపావళి సందేశమని అన్నారు. ఒక చిన్న దీపం చీకటిని తొలగించినట్లే, సానుకూల ఆలోచనలు, సద్భావన సమాజంలోని ప్రతికూల తలను దూరం చేయగలవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.దీపావళి స్ఫూర్తి మన జీవితాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇతరుల జీవితాల్లోనూ వెలుగులు నింపాలని గవర్నర్ అన్నారు. సమాజంలోని పేదలు, నిరుపేదలు, కష్టాల్లో ఉన్నవారితో సంతోషాలను పంచుకోవాలని సూచించారు. ఒక చిన్న పలకరింపు, ఆత్మీయంగా పలికే ఓదార్పు మాట కూడా ఇతరులకు ఎంతో ఆనందాన్ని, మానసిక ధైర్యాన్ని అందించగలవని పేర్కొన్నారు. అయోధ్యలో నిర్వహిస్తున్న ఘనమైన దీపోత్సవ వేడుకల్లో సుమారు 30 లక్షల దీపాలను వెలిగిస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి ఇంటి లోనూ దీపాలు వెలిగించడం ఒక సంప్రదాయంగా మారాలని ఆకాంక్షించారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ అన్నారు. అయోధ్య దీపోత్సవం సందర్భంగా మట్టి ప్రమిదలకు పెరిగిన డిమాండ్ పరిసర గ్రామాల్లోని సంప్ర దాయ కుమ్మరులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పిస్తోందని పేర్కొన్నారు. కొవ్వొత్తులకు బదు లుగా మట్టి ప్రమిదలను వినియోగించడం ద్వారా స్థానిక కళాకారులు, సంప్రదాయ చేతివృత్తుల వారికి చేయూతనివ్వాలని ప్రజలకు పిలుపుని చ్చారు. పండుగల వెనుక ఉన్న అంతరార్థాన్ని తెలుసుకొని, మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూవేడుకలు జరుపుకోవాలని సూచించారు. నవంబర్ 8న జరుపుకోనున్న దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పాటు సురక్షితంగా జరుపుకోవాలని గవర్నర్ సూచిం చారు. ముఖ్యంగా పిల్లల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, వారి సతీమణి అపర్ణ, సంయుక్త కార్యదర్శి ఽ. శశికిరణాచారి, ఏడిసి కాంతి లాల్, అమన్ కుందూ, ఓఎస్డీ శేఖగిరిరావు, డిప్యూటీ సెక్రటరీ జి. పల్లవి, అసిస్టెంట్ సెక్రటరీ కె మురళీ చార్యులు,ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

తెలిపిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, నవంబరు 7 ప్రభా తవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెలీ మహేష్ కుమార్ గౌడ్‌హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు కలగా లని, ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహేష్ కుమార్ గౌడ్ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల ఆశయాలను నెరవేర్చుతూ, తెలంగాణను అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిపేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో, అంకిత భావంతో ముందుకు సాగాలని మహేష్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

సామాజిక న్యాయం సాధకుడు సిఎం రేవంత్‌రెడ్డికి జన్మదినశుభకాంక్షలు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్: సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనలో ముఖ్యమంత్రి కృషి అభినందనీయమని ఆయన నూర్లేళ్ళు ముఖ్యమంత్రిగా ప్రజారంజకంగా పాలన సాగించేశక్తియుక్తి దేవుడు ప్రసాదించాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధమైన కార్యరూపం కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, చిత్తశుద్ధి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత ప్రత్యేకంగా ప్రశంసించదగినవని మంత్రి పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు సామాజిక సమానత్వ సాధనలో కీలక అడుగులని అన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం ప్రజాస్వామ్య పాలనలో సామాజిక బాధ్యతకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు.

ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల అమలుకు ఉత్తర్వులు

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మాదిగ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త:ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ నేతృత్వంలో మాదిగ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని ఉద్యోగుల పదోన్నతుల్లో అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. కాశీం, చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లేశంతో పాటు పలువురు ప్రతినిధులు ఉన్నారు.



వైటిడి 'కార్తికోత

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు భారీ దరఖాస్తులు

నామినేషన్ల ఆఖరి గడువు దాకా దరఖాస్తు చేసుకోవచ్చు:సిఇఒ

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజరవర్గాల్లో ఓటు నమోదు కోసం మొత్తం 12,69,761 దరఖాస్తులు వచ్చాయి. 2021 ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి సంఖ్య పెరిగింది. గ్రాడ్యుయేట్ ఓటర్ల దరఖాస్తుల గడువు శుక్రవారంతో ముగిసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,99,394 దరఖాస్తులు రాగా వరంగల్-ఖమ్మం-నల్గొండలో 6,70,367 దరఖాస్తులు అందాయి. గత గ్రాడ్యుయేట్ ఎన్నికలప్పుడు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో 5,76,462 దరఖాస్తులు రాగా వరంగల్-ఖమ్మం-నల్గొండలో 5,63,282 అప్లికేషన్లు వచ్చాయి. మహబూబ్‌నగర్- రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 1,51,596 దరఖాస్తులు రాగా అతితక్కువగా నారాయణ పేట జిల్లాలో 20,087 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.ఇక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 1,41,808, హైదరాబాద్‌లో 1,04,349, వికారాబాద్ జిల్లాలో 40,147, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 45,611, నాగర్‌కర్నూలులో 43,667, వనపర్తి జిల్లాలో 29,155, జోగులాంబ గద్వాల జిల్లా నుంచి 22,974 పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేశారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గంలో అత్యధికంగా నల్గొండ జిల్లాలో 1,14,525 దరఖాస్తులు రాగా సిద్ధిపేట జిల్లా నుంచి కేవలం 7,329 అప్లికేషన్లు మాత్రమే అందాయి. సూర్యాపేట జిల్లాలో 73,990, యాదాద్రి భువనగిరిలో 49,789, జనగామ జిల్లాలో 35,418, మహబూబాబాద్‌లో 53,718, వరంగల్ జిల్లాలో 66,957, హనుమకొండలో 68,056, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 17,907, ములుగు జిల్లాలో 15,337, భద్రాద్రి కొత్తగూడెంలో 57,370 దరఖాస్తులు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో నల్గొండ తర్వాత ఖమ్మం జిల్లాలో అధికంగా 1,09,971 దరఖాస్తులు అందాయి. ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1,15,350 దరఖాస్తులే ఆమోదం పొందగా వరంగల్-ఖమ్మం-నల్గొండలో 2,33,861 ఓట్లు ఓకే అయ్యాయి. ఈనెల 25న గ్రాడ్యుయేట్ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించి, అదే రోజు నుంచి డిసెంబరు 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తారు. ఈ సమయంలోనూ ఓటు కోసం దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో సుదర్శన్‌రెడ్డి తెలిపారు. డిసెంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు.

అయితే తుది జాబితా ప్రకటించిన తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రాడ్యుయేట్ ఎన్నికల నామినేషన్ల గడువు చివరి రోజు వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని సీఈవో వెల్లడించారు.

కొడంగల్‌ను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతా

రేరా ఇండస్ట్రియల్ హబ్‌లో పారిశ్రామిక వేత్తలతో సిఎం రేవంత్‌రెడ్డి

కొడంగల్,నవంబరు 7ప్రభాతవార్త: కొడంగల్ ప్రాంతాన్ని గ్రో పారిశ్రామిక హబ్‌గా తీర్చాదిద్దడం నా బాధ్యత, నా కల,2027 డిసెంబర్ నాటికి శంషాబాద్ నుంచిడి కొడంగల్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణం పూర్తి చేస్తామని,ఈ ప్రాంతంలో భావితరాలకు ఉద్యోగ ఉపాధి అకాశాలతో పాటు విద్యా సంస్థల ఏర్పాటు కోసం(రేరా) ఎడ్యూకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.కొడంగల్ రూరల్ అగ్రి ఎకానమీ(రేర్) ఇండస్ట్రీయల్ హబ్ అభివృద్ధితో పాటు ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగావశాలు లభిస్తా యని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.2027 డిసెంబర్ కల్లా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డు నిర్మాణం పూర్తితో విమానాశ్రయాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలు ఉంటాయని సీఎం తెలిపారు.ఇండస్ట్రీయల్ హబ్ అవిష్కరణ కార్యక్రమం సందర్భంగా దాదాపు 100 మంది పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు.కొడంగల్ పరిసర ప్రాంతాలు,హైద్రాబాద్ విమానాశ్రయ ప్రాంతం, ఇతర పారిశ్రామిక క్లస్టర్‌కు చెందిన ఏరోస్పేస్, రక్షణ రంగం,గ్రీన్ టెక్నాలజీ, పునరు త్పాదక ఇంధనం, ఉక్కు,రాగి, టెక్స్‌టైల్స్, వ్యవసాయ ఆధారిత పారిశ్రామిక రంగాల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,దామోదర్ రాజనర్సింహ, ఎమ్మె ల్యేలు, ప్రజాప్రతనిధులు, అధికారులు హజరై య్యారు. అనంతరం ఇండస్ట్రీయల్ హబ్‌తో పాటు నరే పార్క్,ధ్రివీ హబన,రైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఈ ప్రాతాన్ని గొప్ప పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడం తన బాధ్యత మాత్రమే కాకుండా తన కల అని తెలిపారు.కొడంగల్‌తోనే నా గుర్తింపు,ఆత్మ గౌరవం అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో అనువైన ప్రాంతమని, రోడ్లు,ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామ న్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ ఇండస్ట్రీ యల్ హబ్‌లో నిర్మాణా చేపడుండడం,మరిన్ని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాడం సంతోషంగా ఉందన్నారు.

భావితరాలకు పరిశ్రమల ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలతో పాటు విద్యాసంస్థల ఏర్పాటు కోసం 250 ఎకరాల్లో కొడంగల్ ఎడ్యూకేషన్ హబ్ రూపు దిద్దుకుంటుదన్నారు. రేడియల్ రోడ్ నిర్మాణంతో కేవలం 70 నిమి సాల్లో కొడంగల్ చేరుకునే అవ కాశం ఉం టుందని,విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టే ముం దు మొదటగా అంతర్జాతీయ విమా నాశ్రయం నుంచి ఇండస్ట్రీయల్ పార్క్ ఎంత దూరం ఉందో చూస్తారని వివరించారు.రానున్న కాలంలో చం దన్‌వెల్లి, సీతారాంపూర్, పరిగి, కొడంగల్ ప్రాం తాలు గొప్ప పారిశ్రామిక అభివృద్ధికి నోచుకుం టాయని చెప్పారు.

కొడంగల్ అన్ని రకాలుగా అభివృద్ధికి అనువైన వ్యూహాత్మక ప్రాంతమని, కర్నాటక,మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్ రాస్ట్రాలకు తక్కు దూరంలో ఉండడం విశేషమని తెలిపారు.పరిశ్ర మల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల వనరులను ఏర్పాటు చేయడానికి ప్రబుత్వం సిద్ధంగా ఉందనిఇందుకోసం అధికా రులు నిత్యం సహకరించడానికి అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అడ్వీన్స టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు జరుగు తుందని, టాటా టెక్నాలజీ సంస్థ సహకారంతో విద్యార్థులకు శిక్షణ అందుతుందన్నారు.

యంగ్‌ఇండియా స్కి ల్‌వర్శిటీ ద్వారా పరిశ్రమల అవస రాలకు అనుగుణంగా శిక్షణ కోర్సులు అందించవచ్చని తెలిపారు.

ములుగులో అటవీ సంపదకు నష్టం లేకుండా ఎకో టూరిజం అభివృద్ధి

ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అనుమతుల ప్రక్రియ వేగవంతం

అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీతో కలిసి మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త: ములుగు జిల్లాలో విస్తారంగా ఉన్న అటవీ, ప్రకృతి సంపదను పరిరక్షిస్తూనే పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక ఆదివాసీ గిరిజనులకు జీవనోపాధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ములుగులో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.అటవీ, పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ములుగు జిల్లాకు వచ్చిన జయేష్ రంజన్ శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి సీతక్కతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లాలోని అటవీ ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణ, ఎకో టూరిజం అభివృద్ధి, ఏజెన్సీ ప్రాంతాల మౌలిక వసతులు, ఆదివాసీ గిరిజనుల జీవనోపాధి తదితర అంశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. ములుగు జిల్లాకు ఉన్న ప్రత్యేక భౌగోళిక, ప్రకృతి వనరుల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని దట్టమైన అడవులు, కొండలు, వాగులు, జలపాతాలు, సహజసిద్ధమైన



ప్రకృతి ప్రాంతాలు పర్యాటకులను ఆకర్షించే సామర్థం కలిగి ఉన్నాయని, అయితే పర్యాటక అభివృద్ధి పేరుతో అటవీ సంపదకు ఎలాంటి నష్టం కలగకుండా పర్యావరణ సమతుల్యతను కాపాడాలని అన్నారు.ప్రకృతిని కాపాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఎకో టూరిజం కేంద్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి పేర్కొన్నారు. స్థానిక ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ గిరిజనులను ఈ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములను చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పించవచ్చని అన్నారు. స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, సంప్రదాయ కళలు, ఆహార ఉత్పత్తులు తదితరాలను పర్యాటక రంగంతో అనుసంధానం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ములుగు ప్రకృతి సంపదను పరిరక్షించడంతో పాటు స్థానిక ప్రజల ఆదాయాన్ని పెంచే విధంగా అభివృద్ధి కొనసాగాలని అన్నారు.అటవీ, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఇతర అత్యవసర మౌలిక వసతుల కోసం చేపట్టే అభివృద్ధి పనులకు కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియలో అనవసర జాప్యం లేకుండా చూడాలని కోరారు.ఏజెన్సీ గ్రామాల ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని జయేష్ రంజన్‌ను మంత్రి కోరారు. ములుగు జిల్లా ప్రకృతి సంపదను భవిష్యత్ తరాలకు కాపాడుతూ, అదే సమయంలో అక్కడి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓతో పాటు అటవీ, పర్యావరణ, జిల్లా పరిపాలనకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా హైదరాబాద్

"ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్" బలోపేతంపై ప్రత్యేక దృష్టి

'ఆర్థా ఫిన్‌టెక్' కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,నవంబరు7,ప్రభాతవార్త:ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే తమ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ లో పరిశోధన, అభివృద్ధి(ఆర్ అండ్ డీ)కి ప్రోత్సాహం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆర్థా ఫిన్‌టెక్ హైదరాబాద్ కార్యాలయాన్ని శనివారం హైటెక్ సిటీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ/ఐటీఈఎస్ రంగంలో హైదరాబాద్ సాధించిన అంతర్జాతీయ గుర్తింపును ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలకూ విస్తరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో భాగంగా పెట్టుబడులకు, ఆవిష్కరణలకు, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌కు దేశంలోనే అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. గ్లోబల్ కంపెనీలు తమ కార్యకలాపాలను హైదరాబాద్ కు విస్తరించేలా "ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజీ ఎకో సిస్టం"ను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. బ్యాంకింగ్‌యాజ్‌ఏసర్వీస్, ఓపెన్ బ్యాంకింగ్ ఏపీఐలు, ఆటోమేటెడ్ ఆన్‌బోర్డింగ్, కేవైసీ/కేవైబీ, ఏఎంఎల్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్ మౌలిక సదుపాయాలు తదితర ఫైనాన్షియల్ టెక్నాలజీ పరిష్కారాలను ఆర్థా ఫిన్ టెక్ అందిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో ఆర్థా ఫిన్ టెక్ సీఈఒ మధు బాబు గడిపాటి, ఆర్మిన్ ఒర్డోదరీ, ఇమాన్యుయేల్ సి. ఫెర్నాండెస్ తదితరులు పాల్గొన్నారు.

వంశీకృష్ణ,వివేక్‌లపై క్రమ శిక్షణ కమిటీకి ఫిర్యాదు

హైదరాబాద్, నవంబరు 7,ప్రభాతవార్త: కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవం దెబ్బతీసేలా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలు వ్యవహరిస్తున్నారని వివిధపార్టీలు మారిన అనుబంధంతో కాంగ్రెసేతర పార్టీల కార్యకర్తలతో సయోధ్యగా ఉంటున్నారని పెద్దపల్లి జిల్లాలో కార్యకర్తలు ఆగ్రహం చెందుతున్నారు. శుక్రవారం మంత్రి పై ఎంపి వంశీకృష్ణ అనుచరులు ఫిర్యాదు చేయడంతో శనివారం శ్రీధర్‌బాబు అనుచరలు ఏకంగా క్రమ శిక్షణ సంఘంకు తమ ఫిర్యాదు ఇచ్చి పెద్దపల్లి జిల్లాలో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకుల ఇబ్బందులు వివరించారు.పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీరుపై మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను విస్మరించి ప్రత్యర్థి బిఆర్ఎస్ నాయకులకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ మహాదేవపూర్ మండల కాంగ్రెస్ నేతలు రాజబాబు, అస్రార్ ఖురేషి తదితరులు గాంధీభవన్ లోని టిపిసిసి క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. మంథని నియోజకవర్గంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు.కోయూరులో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఎంపీ వంశీకృష్ణ.. స్థానిక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కొండ రాజమ్మకు, మండల అధ్యక్షుడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కాటారం, మహాదేవపూర్, మల్లర్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ సర్పంచ్లు, నాయకుల నాయకులను భాగస్వామ్యం చేయడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే, మహాదేవపూర్ మండల పర్యటనకు వచ్చిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. స్థానిక కాంగ్రెస్ నాయకులను, మండల అధ్యక్షుడిని పక్కనపెట్టి, మహాదేవపూర్ మండల బీఆర్ ఎస్ అధ్యక్షుడితో కలిసి భోజనాలు చేయడం, ఆయనతో కలిసి ముద్రవేయడం పార్టీ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని లేఖలో పేర్కొన్నారు.ప్రధాన డిమాండ్లు:ఎంపీ, మంత్రి వ్యవహారశైలిపై పార్టీ అధిష్టానం సమగ్ర విచారణ జరిపించి, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన సంబంధిత నాయకుల నుంచి వివరణ కోరాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి పదవిలో ఉండి బీఆర్ఎస్ నాయకులతో సంబంధాలు పెట్టుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కాగా ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు, గడ్డం కుటుంబానికి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయనే ప్రచారం జరుగు తున్న వేళ గడ్డం వంశీ, వివేక్ వెంకట స్వామిపై ఏకంగా స్థానిక నేతలు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేయడం అధికార పార్టీలో చర్చనీయా సంగా మారింది.

ధరణి పోర్టల్ అక్రమాలపై సిఐడి దూకుడు..

15 టీమ్‌లతో సోదాలు, మరో ఐదుగురు అరెస్ట్

హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ధరణి పోర్టల్ ద్వారా భూ రికార్డుల అక్రమ మార్పులపై సిఐడి విచారణ వేగం పుంజుకుంది. ఈ కేసుకు సంబంధించి సంగారెడ్డిలో నలుగురిని రిమాండుకు తరలించిన సిఐడి తాజాగా శనివారం నాడు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో మరో ఐదుగురిని అరెస్టు చేయడంతో అప్పట్లో ఈ పోర్టల్ వాడకంలో కీలకంగా వున్న ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల గుండెల్లో రై ళ్ల పరిగెడుతున్నాయి. బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటైన ధరణీ పోర్టల్‌లో అనేక అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ప్రభుత్వ, ప్రైవేటు భూములను ఇష్టానుసారం కొందరు వ్యక్తులు, తమ పేరిట, తమకు నచ్చిన వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అభియోగాలు రాగా ఇదే సమయంలో ఆయా ప్రాంతాల ప్రజల నుంచి దీనిపై భారీగా ఫిర్యాదులు కూడా అందాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలో వచ్చాక ధరణీ పోర్టల్‌ను రద్దు చేసి దానిస్థానంలో మరో వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ఇదే సమయంలో ధరణీ పోర్టల్‌లో జరిగిన అక్ర మాలపై నిగ్గు తేల్చేందుకు సిఐడి చేత విచారణకు ఆదేశించింది. దీనిపై సిఐడి ఐఎఎస్, ఐపిఎస్ సహా నిపుణులతో కూడిన ప్రత్యేక విచారణ క మిటీ (సెట్)ని ఏర్పాటు చేసింది. ఆరు నెలల క్రితం ఏర్పాటైన ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల సోదాలు నిర్వహించి ధరణీ పోర్టల్‌లో అ క్రమాలు జరిగినట్లు నిర్దారించింది. దీని తరువాత సెట్ అధికారులు ఈ అక్రమాలను ఫోరెన్సిక్ ఆడిట్‌కు పంపారు. దీంతో పాటు డిజిటల్ ఆధా రాలను సైతం పక్కాగా సేకరించారు. 2020 అక్టోబర్ నుంచి 2024 డిసెంబర్ మధ్య జరిగిన సుమారు ఎనిమిది లక్షల లావాదేవీల్లో 22 వేల కు పైగా లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్న ట్లు ఆడిట్‌లో ఫోరెన్సిక్ ఆడిట్‌లో గుర్తించారు. భూ రికార్డులను అక్రమంగా మార్చడం, అనధికారికంగా పోర్టల్‌లోకి లాగిన్ కావడం వంటి అక్రమాలకు కొందరు పాల్పడినట్లు సిఐడి విచారణలో తేలింది. దీని తరువాత రెండు రోజులుగా సిఐడి అధికారులు ధరణీ పోర్టల్ ఎక్కువగా దుర్వినియోగం జరిగిన హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి, జనగామ, సిద్దిపేట వంటి ప్రాంతాల్లో మెరుపు దాడులు నిర్వహించారు. మొత్తం 15 బృందాలతో సోదాలు నిర్వహించి అప్పట్లో ధరణీ పోర్టల్‌ను నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేటు సి బ్బందిని విచారించారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా లో నలుగురిని అరెస్టు చేసి అక్రమాలలో వారి పాత్ర నిర్దారణ అవడంతో రిమాం డుకు తరలిం చారు. తాజాగా శనివారం నాడు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో అక్రమాలకు పాల్పడ్డ మరో ఐదుగురిని అరెస్టు చేశా రు. వీరిని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్‌లో రెవెన్యూ కార్యాలయాల్లో పనిచేసే పోర్టల్ ఆపరేటర్లు, ప్రైవేటు వ్యక్తులు, మధ్యవర్తుల పాత్రపై సిఐడి అధికారులు విచారణ చేయసా గారు. వీరంతా అనధికారికంగా పోర్టల్‌లోకి ప్రవేశించి విలువైన భూముల యాజమాన్య వివరాలను మార్చినట్లు సిఐడికి ఆధారాలు లభించినట్లు తెలిసింది. మేడ్చల్‌మల్కాజిగిరి, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి, సంగా రెడ్డి, సిద్దిపేట, యాదాద్రి జిల్లాల్లో ఈ గోల్‌మాల్ లావాదేవీలు ఎక్కువగా జరిగాయని తెలిసింది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో కీలక ఆధారాలు.. అసలు సూత్రధారుల కోసం వేట ఇదిలావుండగా ధరణి భూ అక్రమాల వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు సిఐడి అధికారులు సాంకేతిక ఆధారాలపై ప్రత్యేకంగా దృష్టి సా రించారు. ఇప్పటికే నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో పలు కీలక డిజిటల్ ఆధారాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్‌లో భూ రికార్డులను ఎవరు మార్చారు? ఎప్పుడు మార్పులు చేశారు? ఎవరికి లబ్ధిచేకూరేలా ఈ అక్రమాలకు పాల్పడ్డారు? అనే కోణాల్లో అధి కారులు ఆధారాలను విశ్లేషిస్తున్నారు. ధరణి ఆపరేటర్లు, ప్రైవేటు వ్యక్తుల పాత్రతో పాటు ఈ వ్యవహారంలో వారికి సహకరించిన ఇతర వ్యక్తుల వివరాలను కూడా సేకరిస్తున్నారు. ఇప్పటికే అరెస్టయిన నిందితుల విచారణ ద్వారా మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశంవుంది. భూదాన్ భూముల బై నెంబర్ల వ్యవహారంలో జరిగిన అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? ఈ అక్రమాల ద్వారా ఎంతమేర భూముల రికార్డులను తారుమారు చేశారు? అనే అంశాలపై సిఐడి దర్యాప్తు కొనసాగుతోంది.అక్రమాలకు పాల్పడిన ప్రధాన వ్య క్తులను గుర్తించి వారి పాత్రను నిర్ధారించే దిశగా అధికారులు వేట కొనసాగిస్తున్నారు.

30సార్లు వచ్చినా సిఎం చేసేదేమీలేదు..

మూడేళ్లలో సిద్దిపేటలో జరిగిందేమీలేదు

వెటర్నరీ కళాశాలను సైతం కొడంగల్‌కు తీసుకెళ్లారు: హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సిఎం రేవంత్‌రెడ్డి సిద్దిపేటకు మూడు సార్లు కాదు ముప్పై సార్లు వచ్చిన నువ్ చేసేదేమిలేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం నూతనంగా ఎన్నికైనా పార్టీ విద్యార్థి విభాగం గ్రామ కమిటీల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటకు వచ్చి రుణ మాఫీ చేస్తానని..45 రోజుల్లో రైతు బంధు వేస్తా అని మోసం చేసిన ఘనుడు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సిద్దిపేటలో మూడేండ్ల కాంగ్రెస్ పాలనలో అడుగు పని జరగలేదని రేవంత్‌రెడ్డి సిద్దిపేటకు వస్తే ప్రజలకు క్షమాపణ చెప్పి రావాలన్నారు.సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు తీసుకెళ్లారని వెటర్నరీ కళాశాలను సిద్దిపేటకు ఇచ్చా రావాలన్నారు. ఆపిన పనులు ప్రారంభం చేసి సిద్దిపేటకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ సర్కార్ రేవంత్‌రెడ్డి వచ్చాక అన్ని ఎగొట్టుడే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటే కేసులు పెడు తున్నాడని ఎన్ని కేసులు పెట్టిన సిఎంను ప్రశ్నించడం మాత్రం ఆగదన్నారు. రైతు బంధు బకాయిలు,ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ,విద్యార్థి భరోసా కార్డు,నిరుద్యోగ భృతి, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి హామీలను ఎగొట్టాడు అందుకే ఆయన అనుముల రేవంత్‌రెడ్డి కాదు ఎగవేతల రేవంత్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జిల్లాను రిజర్వాయర్ల జిల్లాగా



బిఆర్ఎస్‌వి నూతన కమిటీల సన్మాన సమావేశంలో మాట్లాడుతున్న హరీష్‌రావు

మార్చుకున్నామన్నారు. మేడిగడ్డలో ఉన్న 84 పిల్లర్లలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే మరమ్మత్తు చేయకుండా ప్రాజెక్టు మొత్తాన్ని బద్నాం చ

నేడు హై వోల్టేజ్ మ్యాచ్

ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో కీలక పోరుకు భారత్ రె'డ్డీ

ఒమన్: భారత్, పాకిస్థాన్ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఏసీసీ పురుషుల అండర్19 ఆసియా కప్ 2026లో భాగంగా ఇరు జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీలో గ్రూప్ ఏ లో ఉన్న భారత్, పాకిస్థాన్ మధ్య ఈ నెల 8న కీలక మ్యాచ్ జరగనుంది. ఒమన్‌లోని అల్ అమెరాత్ క్రికెట్ గ్రౌండ్ ఈ పోరుకు వేదిక కానుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 10:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో విజయాలు సాధించిన ఇరు జట్లు ఈ పోరులోనూ గెలిచి గ్రూపులో తమ ఆధిపత్యాన్ని చాటాలని చూస్తున్నాయి. దీంతో యువ ఆటగాళ్ల ప్రతిభకు ఈ మ్యాచ్ మంచి పరీక్షగా నిలవనుంది. భారత్, పాకిస్థాన్ యువ జట్ల మధ్య పోరు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. గతంలో జరిగిన అండర్19 ప్రపంచకప్, ఆసియా కప్ మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఈసారి కూడా గ్రూప్ ఏ లో కీలకమైన ఈ మ్యాచ్‌లో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా భారత బ్యాటింగ్, పాకిస్థాన్ బౌలింగ్ మధ్య పోటీ మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. రెండు జట్లు తొలి మ్యాచ్‌ల్లో భారీ విజయాలు సాధించడంతో ఈ పోరుపై అంచనాలు పెరిగాయి. ఇక భారత అండర్19 జట్టు ఈ టోర్నీలో శుభారంభం చేసింది. నేపాల్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 128 పరుగులకే ఆలౌటైంది. అనంతరం భారత యువ బ్యాటర్లు వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించారు. 129 పరుగుల లక్ష్యాన్ని 10 వికెట్ల తేడాతో సొంతం చేసుకున్నారు. ఈ విజయంతో భారత జట్టు మంచి ఆత్మవిశ్వాసంతో పాకిస్థాన్‌తో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. మరోవైపు పాకిస్థాన్ అండర్19 జట్టు కూడా తొలి మ్యాచ్‌లో అదరగొట్టింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో జరిగిన పోరులో తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రత్యర్థి జట్టు 224 పరుగులు చేయగా, పాకిస్థాన్ 225/1 స్కోరుతో లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ కూడా మంచి ఫామ్‌లో ఉంది.







చెన్నై ఓపెన్ ఫైనల్‌కు వైష్ణవి-రుతుజా జోడీ

షెన్‌జెన్ (చైనా): చెన్నై ఓపెన్-2026, శనివారం జరిగిన ఉత్కంఠ భరితమైన సెమీఫైనల్‌లో భారత క్రీడాకారిణులు వైష్ణవి అడ్కర్-రుతుజ భోసలే, పోలాండ్‌కు చెందిన రెండో సీడ్ వెరోనికా ఫాల్కోవ్స్కా-అమెరికాకు చెందిన అలనా స్మిత్‌లను ఓడించి డబ్ల్యూటిఏ టూర్‌స్థాయి డబుల్స్ ఫైనల్‌కు చేరిన మొట్టమొదటి పూర్తిభారతీయ జంటగా చరిత్ర సృష్టించారు. పోలిష్, అమెరికన్ జోడి మ్యాచ్‌ను చేజిక్కించుకునేలా కనిపించినప్పటికీ, నిర్ణయాత్మక సూపర్ టైబ్రేక్‌లో సంయమనం కోల్పోకుండా, మ్యాచ్ మధ్యలో తడబడిన భారత జోడి 6-2, 2-6, 10-8 తేడాతో విజయం సాధించింది. తొలి సెట్‌లో అడ్కర్, భోసలే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ప్రత్యర్థుల తప్పిదాలను సద్వినియోగం చేసుకుంటూ 4 -1తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించారు. మూడవ గేమ్‌లో భోసలే సునాయాసంగా పట్టు నిలుపుకొని ఆధిక్యాన్ని మరింత పటిష్టం చేసుకుంది. ఫాల్కోవ్స్కా చేసిన ఫోర్‌హ్యాండ్ తప్పిదం ఆతిథ్య జంటకు మరో బ్రేక్ అవకాశాన్ని కల్పించగా, భోసలే దాన్ని సద్వినియోగం చేసుకొని డబుల్‌బ్రేక్ ఆధిక్యాన్ని నెలకొల్పింది. రెండవ సెట్‌లో ఆట గమనం మారింది. మూడవ, ఐదవ గేమ్‌లలో స్మిత్, ఫాల్కోవ్స్కా సర్వీస్‌ను బ్రేక్ చేసే అవకాశాలను ఇండియన్స్ కోల్పోయింది. ఆడ్కర్ ఆరవ గేమ్‌లో ఓడిపోయింది. తదనంతరం భారత్ జోడీ మ్యాచ్‌ను 1-1 సెట్‌తో సమం చేసింది. నిర్ణయాత్మక సూపర్ టైబ్రేక్‌లో ఫాల్కోవ్స్కా స్మిత్ 3-0 ఆధిక్యాన్ని సాధించారు. కానీ భోసలే, అడ్కర్ ఒక విన్నింగ్ వాలీతో మ్యాచ్ పాయింట్ సాధించి ఫోర్‌హ్యాండ్‌తో చారిత్రాత్మక విజయాన్ని ఖాయం చేసుకున్నారు.

వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌గా ప్రణవ్



వెల్లింగ్టన్: ఫిడే ప్రపంచ జూనియర్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్- 2026లో భారత ఆటగాడు ప్రణవ్ వెంకటేష్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. ర్యాపిడ్ విభాగంలో రజత పతకం గెలుచుకున్న కొద్ది రోజులకే ప్రణవ్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో టైటిల్ గెలుచుకున్నాడు. గత సంవత్సరం క్లాసికల్ టైమ్ కంట్రోల్‌లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన చెన్నైకి చెందిన 20 ఏళ్ల క్రీడాకారుడు, 2026 ఫిడే ప్రపంచ జూనియర్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో 13 రౌండ్లలో 10.5 పాయింట్లు సాధించాడు. 9.5 పాయింట్లతో రెండో స్థానాన్ని పంచుకున్న ముగ్గురు ఆటగాళ్ల కంటే ప్రణవ్ ఒక పాయింట్ ఆధిక్యంతో ముగించాడు. మహిళల బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో, ఆముక్త గుంతక 13 రౌండ్లలో 9 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది ఆరంభంలో జరిగిన 2026 చెస్ ఒలింపియాడ్‌లో భారతదేశం పతకం గెలవడంలో కీలక పాత్ర పోషించిన ఐఎం సవితా శ్రీ, 8.5 పాయింట్లతో ఏడవ స్థానంలో నిలిచారు. అంతకుముందు జరిగిన ఫిడే మహిళల ప్రపంచ జూనియర్ ర్యాపిడ్ ఛాంపియన్‌షిప్‌లో కూడా సవిత 5.5 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో నిలిచి, భారతదేశం తరపున అగ్ర ప్రదర్శనకారిణిగా నిలిచింది.

వర్షంతో గట్టెక్కిన భారత్

న్యూజిలాండ్‌కు తప్పని పరాజయం

వెల్లింగ్టన్: న్యూజిలాండ్ పర్యటనలో టీమిండియా జోరు కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ భారత్ గెలుపొందింది. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన 4 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలో నిలిచింది. వర్షం కారణంగా గంట ఆలస్యంగా ఈ మ్యాచ్ ప్రారంభంకాగా అంపైర్లు ఆటను 47 ఓవర్లకు కుదించారు. భారత బ్యాటింగ్‌లో వర్షం మరోసారి అంతరాయం కలిగించగించింది. దీంతో డీఎల్ఎస్ లెక్కన భారత్ 4 పరుగులు అదనంగా చేయడంతో అంపైర్లు విజేతగా ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో మందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 41 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్(55) హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ మిచెల్ సాంట్నర్(31) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు తీవ్రంగా నిరాశపర్చారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీ, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లతో సత్తా చాటారు. అనంతరం 135 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆరంభంలోనే బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(0), జాకబ్ డఫీ వేసిన రెండో ఓవర్‌లోనే గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. బౌండరీతో జోరు కనబర్చిన కోహ్లీ(7) కూడా డఫీ మరుసటి ఓవర్‌లో క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి శ్రేయస్ అయ్యర్ వచ్చి(30), రోహిత్ శర్మ(23), రెండు భారీ సిక్స్‌లు బాదాడు. కానీ అతన్ని కైల్ జెమీసన్ క్యాచ్ ఔట్‌గా బోల్తా కొట్టించాడు. దాంతో తొలి పవర్ ప్లేలో భారత్ 3 వికెట్లకు 40 పరుగులే చేసింది. తదుపరి అక్షర్ పటేల్(7)ను ఫిషర్ ఔట్ చేయగా, కేల్ రాహుల్‌తో కలిసి అయ్యర్ ఆచితూచి ఆడాడు. కానీ జెమీసన్ బౌలింగ్‌లో చెత్త షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 39 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. టీమ్ సీఫెర్ట్ స్టన్నింగ్ బౌండరీ లైన్ క్యాచ్‌కు నమన్ ధీర్(12) వెనుదిరగ్గా, అన్షుల్ కాంబోజ్(1)ను జెమీసన్ పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి ఆకిబ్ నబీ రాగా రాహుల్ (26 నాటౌట్) గెలుపు కోసం పోరాడాడు. కానీ వర్షంతో ఆట నిలిచిపోయింది. భారత్ విజయానికి 22 పరుగులు అవసరం కాగా న్యూజిలాండ్ గెలవడానికి మూడే వికెట్లు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్లే ఉండటంతో ఉత్కంఠ తప్పదని అనుకున్నా వర్షం భారత్‌ను గట్టెక్కించింది. వరుసగా వికెట్లు కోల్పోయినా దూకుడుగా ఆడటం భారత్‌కు కలిసొచ్చింది. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి భారత్ 26 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో కైల్ జెమీసన్(3/35), జాకోబ్ డఫీ(3/35) మూడేసి వికెట్లు తీయగా, మాథ్యూ ఫిషర్(1/23) ఒక వికెట్ పడగొట్టాడు.



పారిస్ మాస్టర్స్: తొలిసారి సెమీ ఫైనల్స్‌కు అల్కరాజ్

పారిస్: ప్రపంచ నంబర్ టూ కార్లోస్ అల్కరాజ్, రెండు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని, టేలర్ ఫ్రిట్జ్‌ను 6 -7(10) 7-5, 6-3 తేడాతో ఓడించి, తొలిసారిగా పారిస్ మాస్టర్స్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నాడు. అల్కరాజ్ కూడా కొన్నిసార్లు అవకాశాలను వృధా చేశాడు, మొదటి సెట్‌లో మూడు సెట్ పాయింట్లను చేజార్చుకున్నాడు. గత రౌండ్‌లో మాటియో బెరెట్టిని చేయి గాయంతో వైదొలగడంతో వాకోవర్ పొందిన ఆ స్పానిష్ ఆటగాడు, ఆరంభంలోనే ఒక బ్రేక్ సాధించి, మొదటి సెట్‌ను సునాయాసంగా గెలుస్తున్నట్లు కనిపించాడు. కానీ ఫ్రిట్జ్ తిరిగి బ్రేక్ చేసి, మ్యాచ్‌ను టైబ్రేక్‌కు దారితీశాడు. ఆ తర్వాత అల్కరాజ్ మూడు సెట్ పాయింట్లను వృధా చేయడంతో, ఫ్రిట్జ్ తన రెండవ పాయింట్‌తో సెట్‌ను కైవసం చేసుకున్నాడు. అల్కరాజ్ తప్పులు పెరిగిపోవడంతో, తన సర్వ్‌లో 11 వద్ద 0-40తో వెనుకబడ్డాడు. అతను వరుసగా నాలుగు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని తన సర్వ్‌ను నిలబెట్టుకున్నాడు, కానీ కొద్దిసేపటికే అతని సర్వ్ బ్రేక్ అవ్వడంతో ఫ్రిట్జ్ 4-3 ఆధిక్యంలోకి వెళ్ళాడు. అల్కరాజ్ రెండవ సెట్‌ను కైవసం చేసుకుని 4-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లి, తన మొదటి మ్యాచ్ పాయింట్‌తో విజయాన్ని ఖాయం చేసుకున్నాడు. అంతకుముందు, మూడవ సీడ్ బెన్షన్ తన తోటి అమెరికన్ టామీ పాల్‌ను 6-4 4-6 6-3 తేడాతో ఓడించి చివరి నాలుగు స్థానాలకు చేరుకున్నాడు.



ఐపిఒకు వస్తున్న హిందుస్థాన్ కోకాకోలా



న్యూఢిల్లీ, నవంబరు 7: శీతల పానీయాల సంస్థ కోకాకోలా భారతీయ బాట్లింగ్ వ్యాపార సంస్థ హిందుస్థాన్ కోకాకోలా హోల్డింగ్స్ స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఇందుకోసం కంపెనీ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీకి ఐపిఒకు సంబంధించిన ముసాయిదా పత్రాలను దాఖలు చేసింది. నవంబరు 6న దాఖలు చేసిన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ప్రకారం, ప్రమోటర్ సంస్థ హిందుస్థాన్ కోకాకోలా ఓవర్సీస్ హోల్డింగ్స్ గరిష్ఠంగా 99.75 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉండనుంది. షేర్ల విక్రయం ద్వారా వచ్చే మొత్తంలో కంపెనీకి ఎలాంటి నిధులు అందవు. మొత్తం డబ్బు షేర్లను విక్రయించే వాటాదారుకే వెళ్తుంది. 2027లో సంస్థను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసే అవకాశాలను పరిశీలిస్తున్నది. భారతదేశంలో కోకాకోలా బాట్లింగ్ కార్యకలా పాలు నిర్వహించే హిందుస్థాన్ కోకాకోలా బేవరేజెస్ మాతృ సంస్థ.హెచ్‌సిసిహెచ్. ఈసంస్థ ప్రధానంగా మూడు విభాగాల్లో పానీయాల వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. స్పార్క్లింగ్ డ్రింక్స్, హైడ్రేషన్, స్టిల్స్ విభాగాల్లో జ్యూస్‌లతో సహా వివిధ రకాల పానీయాలను తయారు చేయడం, ప్యాకేజింగ్ చేయడం, పంపిణీ చేయడం, విక్రయించడం వంటి కార్యకలాపాలు చేపడుతోంది. ఈ యేడాదిలో జూన్ నాటికి కంపెనీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో మొత్తం 41 రకాల పానీయాలు ఉన్నాయి. అదే సమయానికి దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల రిటైల్ దుకాణాలకు కంపెనీ తన ఉత్పత్తులను సరఫరా చేస్తోంది. ఈ భారీ పంపిణీ వ్యవస్థకు 2,273 మంది డిస్ట్రిబ్యూటర్లు మద్దతుగా ఉన్నారు. 2026 జూన్ 30తో ముగిసిన మూడు నెలల కాలంలో హెచ్‌సిసిహెచ్ వ్యాపార విభాగాల నిర్వహణ ఆదాయం రూ.4,310.17 కోట్లుగా నమోదైంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 20.46 శాతం వృద్ధి. ఇదే సమయంలో మొత్తం అమ్మకాల పరిమాణం 18.61 శాతం పెరిగింది. చేసిన తేదీ నాటికి కోకాకోలా కంపెనీకి హెచ్‌సిసిహెచ్‌లో 60 శాతం వాటా ఉంది. హిందుస్థాన్ కోకాకోలా ఓవర్సీస్ హోల్డింగ్స్ ద్వారా ఈ వాటాను కలిగి ఉంది. 40 శాతం వాటా జూబిలెంట్ బేవరేజెస్ చేతిలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా బాట్లింగ్ వ్యాపార ఆస్తులను తగ్గించుకుని, తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని విస్తరించే వ్యూహంలో భాగంగానే కోకాకోలా ఈ చర్యలు చేపడుతోంది. ప్రపంచవ్యాప్తంగా కోకాకోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2024లో రాజస్థాన్, బీహార్, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో తన బాట్లింగ్ కార్యకలాపాలను ఇప్పటికే ఉన్న ఫ్రాంచైజీ భాగస్వాములకు కోకాకోలా బదిలీ చేసింది. ఈ లావాదేవీల ద్వారా సంస్థకు 290 మిలియన్ డాలర్లు (సుమారు రూ.2,420 కోట్లు) లభించాయి. ఈ ఐపిఒకు కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, జెపి మోర్గాన్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ, యాక్సిస్ క్యాపిటల్, గోల్డ్‌మన్ సాక్స్ (ఇండియా) సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి. కేఫిన్ టెక్నాలజీస్ ఈ ఐపిఒకు రిజిస్ట్రార్‌గా వ్యవహరించనుంది.

మ్యూచువల్‌ఫండ్స్‌లో సెబీ కొత్త సెటిల్‌మెంట్ నిబంధనలు



ముంబయి, నవంబరు 7: మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించి సెబీ కొత్త నిబంధనలు తెచ్చింది. ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో మ్యూచువల్ ఫండ్ పథకాల అర్హత కలిగిన కొనుగోలు, అమ్మకాల లావాదేవీలకు సంబంధించిన నగదు సెటిల్‌మెంట్ విధానంలో మార్పులు చేసింది. సెబీ ప్రకటించిన సవరించిన సెటిల్‌మెంట్ ఫ్రేమ్‌వర్క్ 2027 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ కొత్త విధానం ప్రధానంగా మ్యూచువల్ ఫండ్ పథకాలకు అవసరమయ్యే తాత్కాలిక నగదు అవసరాలను తగ్గించడం, సెటిల్‌మెంట్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా మార్చడమే లక్ష్యంగా ఉంది. సవరించిన ఫ్రేమ్‌వర్క్ ప్రకారం, అర్హత కలిగిన కొనుగోలు, అమ్మకాల లావాదేవీల నగదు బాధ్యతలను నెట్ ఫండ్స్ ప్రాతిపదికన సర్దుబాటు చేసుకునేందుకు సెబీ అనుమతి ఇచ్చింది. అయితే ఈ నెట్టింగ్ సదుపాయం కొన్ని నిర్దిష్ట షరతులకు లోబడి ఉంటుంది. ముఖ్యంగా ఇది ప్రతి మ్యూచువల్ ఫండ్ స్కీమ్ స్థాయిలోనే వర్తిస్తుంది. అంటే ఒక స్కీమ్‌కు సంబంధించిన అమ్మకాల ద్వారా వచ్చే నగదును అదే స్కీమ్‌లోని అర్హత కలిగిన కొనుగోలు లావాదేవీల లయబిలిటీతో సర్దుబాటు చేయవచ్చు. ఒక మ్యూచువల్ ఫండ్ స్కీమ్ ఒకే సెటిల్‌మెంట్ సైకిల్‌లో అర్హత కలిగిన సెక్యూరిటీలను రూ.100 కోట్లకు కొనుగోలు చేస్తే, అదే సమయంలో రూ.80 కోట్ల విలువైన అర్హత కలిగిన సెక్యూరిటీలను విక్రయించింది. పాత విధానంలో రూ.100 కోట్ల కొనుగోలు బాధ్యతను పూర్తిగా నెరవేర్చేందుకు అవసరమైన నిధులను విడిగా సమకూర్చుకోవాల్సి వచ్చేది. కానీ కొత్త నెట్టింగ్ విధానంలో రూ.80 కోట్ల అమ్మకాల నగదును సర్దుబాటు చేసి, కేవలం రూ.20 కోట్ల నికర నగదు బాధ్యతను తీర్చాల్సి ఉంటుంది. దీంతో సెటిల్‌మెంట్ కోసం తాత్కాలికంగా అవసరమయ్యే నగదు మొత్తం తగ్గే అవకాశం ఉంది. సెబీ నెట్టింగ్ సదుపాయానికి కొన్ని పరిమితులను కూడా విధించింది. కొనుగోలు, అమ్మకాల లావాదేవీలు అదే మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌కు సంబంధించినవై ఉండాలి. రెండు లావాదేవీలు అదే సెటిల్‌మెంట్ సైకిల్‌లో జరగాలి. సెబీ నిర్దేశించిన అర్హత కలిగిన లావాదేవీల నిర్వచనానికి అవి అనుగుణంగా ఉండాలి. వేర్వేరు మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ మధ్య నగదు బాధ్యతలను నెట్ చేయడానికి అనుమతి ఉండదు. నెట్టింగ్ సదుపాయం ప్రధానంగా నగదు సెటిల్‌మెంట్‌కే పరిమితం అవుతుంది. సెక్యూరిటీల డెలివరీ మాత్రం మారదు కొత్త విధానంలో నగదు బాధ్యతలను నెట్ ప్రాతిపదికన సర్దుబాటు చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, సెక్యూరిటీల అసలు డెలివరీ, స్వీకరణ మాత్రం గ్రాస్ ప్రాతిపదికన కొనసాగుతుంది. అంటే షేర్లు లేదా ఇతర సెక్యూరిటీల డెలివరీ విషయంలో కొనుగోలు, అమ్మకాల లావాదేవీలు విడివిడిగానే సెటిల్ అవుతాయి. ఇది మార్కెట్‌లోని ప్రస్తుత భద్రతా వ్యవస్థలను కొనసాగించేందుకు ఉద్దేశించిన నిబంధనగా భావిస్తున్నారు. ఈ నిర్ణయం ముఖ్యంగా తరచూ తమ పోర్ట్‌ఫోలియోను రీబ్యాలెన్స్ చేసే ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ పథకాలకు ఉపయోగకరంగా ఉండవచ్చు. పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్‌లో భాగంగా మ్యూచువల్ ఫండ్స్ ఒకే సమయంలో కొన్ని సెక్యూరిటీలను విక్రయిస్తూ, మరికొన్ని సెక్యూరిటీలను కొనుగోలు చేస్తుంటాయి. కొత్త నెట్టింగ్ విధానం ద్వారా తాత్కాలిక నగదు అవసరాలు తగ్గే అవకాశం ఉంది. దీంతో లిక్విడిటీ మేనేజ్‌మెంట్ మరింత సమర్థవంతంగా మారవచ్చు. పెద్ద మొత్తంలో రోజువారీ లావాదేవీలు నిర్వహించే అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు, కస్టోడియన్లపై ఉండే కొన్ని ఆపరేషనల్ ఒత్తిడులు కూడా తగ్గే అవకాశం ఉంది. సాధారణ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధన వల్ల వెంటనే పెద్ద మార్పు కనిపించే అవకాశం లేదు. మ్యూచువల్ ఫండ్ యూనిట్ల కొనుగోలు లేదా రిడెంప్షన్ విధానంలో ప్రత్యక్ష మార్పులు ఉండవు. స్టాంప్ డ్యూటీకి సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న విధానాన్ని కొనసాగించాలని సెబీ నిర్ణయించింది. సెక్యూరిటీల డెలివరీ ఆధారంగా వర్తించే ప్రస్తుత పన్నులు, చార్జీల విధానంలో ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా ప్రత్యక్ష మార్పు ఉండదు. కొత్త విధానం అమలుకు మార్కెట్ భాగస్వాములకు సమయం ఇచ్చేందుకు సెబీ ఏప్రిల్ 1, 2027ను అమలు తేదీగా నిర్ణయించింది.

ఇటలీ సంస్థ పినిన్ఫారియాలో టెక్ మహీంద్రకు మెజార్టీ వాటా



ముంబయి, నవంబరు 7: ఇటలీకి చెందిన ప్రముఖ కార్ డిజైన్ సంస్థ పినిన్ఫారినాలో టెక్‌మహీంద్రా వాటా పెంచుకుంటోంది. ప్రస్తుతం ఇందులో 82.57 శాతం వాటాను కలిగిఉండగా, ఈకొనుగోలు పూర్తయితే తనవాటాను ఏకంగా 92.59 శాతానికి పెంచుకోనుంది. ఈ ట్రాన్సాక్షన్లో భాగంగా టెక్ మహీంద్రా సబ్సిడరీ పిఎఫ్ హోల్డింగ్స్ బివి, పినిన్ఫారినాకు చెందిన 7.89 మిలియన్ షేర్లను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇక్కడ ఒక్కో షేరు కోసం 1.20 యూరోలు చెల్లించనుంది. ఈ షేర్లు కంపెనీ మొత్తం జారీచేసిన మూలధనంలో10.02 శాతానికి సమానం. డీల్ వాల్యూ 9.46 మిలియన్ యూరోలు. ఈ కొనుగోలు కోసం టెక్ మహీంద్రా కంపెనీ గరిష్ఠంగా 9.46 మిలియన్ యూరోలను నగదు రూపంలో చెల్లించనుంది. అంటే ఇది ఆల్ క్యాష్ డీల్ అని చెప్పొచ్చు. ఇదే భారత కరెన్సీలో చూస్తే ఏకంగా రూ. 100 కోట్ల వరకు విలువ చేస్తుంది. ఇందులో భాగంగా 7.89 మిలియన్ షేర్లను ఒక్కొక్కటి 1.20 యూరోల చొప్పున కొనుగోలు చేయనుంది. ప్రస్తుతానికి పిఎఫ్ హోల్డింగ్స్ బివి దగ్గర పినిన్ఫారినాలో 82.57 శాతం వాటా ఉంది. తాజాగా కొనుగోలు చేయనున్న 10.02 శాతం వాటా కలిపితే మొత్తం 92.59 శాతానికి చేరుతుంది. 2026, డిసెంబర్ 31 నాటికి ఈ డీల్ పూర్తయ్యే అవకాశం ఉందని కంపెనీ వెల్లడించింది. పినిన్ఫారినాను ఇటలీ స్టాక్ ఎక్స్ఛేంజ్ అయిన బోర్సా ఇటాలియానా నుంచి డీలిస్ట్ చేసే ప్రక్రియలో భాగంగా ఈ కొనుగోలు జరుగుతోంది.

మూడునెలల్లోనే రెట్టింపు రిటర్నులిచ్చిన మిల్కీమిస్ట్



ముంబయి, నవంబరు 7: పాలఉత్పత్తుల తయారీ విక్రయసంస్థ మిల్కీ మిస్ట్ డైరీ ఫుడ్స్ స్టాక్ మూడునెలల వ్యవధిలోనే రెట్టింపు లాభాలు తెచ్చిపెట్టింది. సంస్థ ఆగస్టులో ఐపిఒకు వచ్చింది. ఆగస్ట్ 11, 13 మధ్య సబ్‌స్క్రిప్షన్ జరగ్గా, ఏకంగా 41 రెట్లకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపిఒఇష్యూప్రైస్ రూ.140గా ఉండగా, సుమారు 17.86 శాతం ప్రీమియంతో ఆగస్ట్ 18న రూ. 165 వద్ద లిస్టింగ్ అయింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 296 వద్ద ముగిసింది. ఈ క్రమంలో దాదాపు 3 నెలలలోపు వ్యవధిలోనే మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది. ఒక్కో షేరుపైనే రూ. 156 పెరిగింది. ఈ క్రమంలో ఏకంగా షేరు ధర 112 శాతం పెరిగింది. ఐపిఒ కింద సక్సెస్‌ఫుల్‌గా షేర్లు అలాట్ అయిన వారికి డబుల్ రిటర్న్స్ వచ్చాయి. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ వాల్యుయేషన్ రూ. 22.82 వేల కోట్లుగా ఉంది. స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 342.40 కాగా, కనిష్ఠ ధర రూ. 165గా ఉంది. ఇక్కడ రూ. 342.40 గరిష్ఠ ధర దగ్గర చూస్తే ఇష్యూ ప్రైస్‌తో చూస్తే ఏకంగా 145 శాతం పెరిగింది. ఇటీవలి కాలంలో చూస్తే నెల వ్యవధిలో 12 శాతం పడిపోయింది. ఐపిఒలో భాగంగా రూ. 1553 కోట్ల మేర నిధుల్ని సమీకరించింది. ఫ్రెష్ ఇష్యూ కింద 10 కోట్లకుపైగా షేర్లను ఆఫర్ చేసి రూ. 1428 కోట్లను సేకరించగా, ఆఫర్ ఫర్ సేల్ కింద 89 లక్షలకుపైగా షేర్లను తెచ్చి రూ. 124.98 కోట్ల నిధులు సమీకరించింది. ఒక్కో లాట్ కింద 107 షేర్లను కొనుగోలు చేయాలి. ఇక్కడ కనీస పెట్టుబడి రూ. 14980గా నిర్ణయించింది. దీని కింద లాట్స్ వచ్చిన వారు ఇప్పుడు డబుల్ ప్రాఫిట్స్ పొందడం విశేషం. 2026 ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో నికర లాభం రూ. 64.5 కోట్లకు చేరుకుంది. ఇది దాదాపు 10 రెట్లు పెరిగింది. కంపెనీ ఆదాయం కూడా వార్షిక ప్రాతిపదికన 45 శాతం పెరిగి రూ. 973 కోట్లకు చేరింది.

దీపావళి బిజినెస్ టర్నోవర్ రూ.5 లక్షలకోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 7: దీపావళి పండుగ సీజన్ వ్యాపార వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సీజన్‌లో సుమారు రూ.5 లక్షలకోట్ల భారీ వ్యాపారం జరుగుతుం దని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సిటిఐ) అంచనా వేసింది. దేశ రాజధాని ఢిల్లీలోనే దాదాపు రూ.80 వేల కోట్ల వాణిజ్యం నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. సిటిఐ చైర్మన్ బ్రిజేష్ గ